teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక


ములుగు | సంపుటి : 03 | సంచిక : 322 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 10 ఏప్రిల్ 2025 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## తెలంగాణ, ఏపీకి కేంద్రం గుడ్ న్యూస్

విభజన సమస్యలపై దృష్టి పెట్టిన కేంద్ర హెూంశాఖ

హైదరాబాద్- అమరావతి మధ్య గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే రోడ్డు నిర్మాణానికి తాజాగా గ్రీన్ సిగ్నల్



### ఐదు స్లాట్లలో ఇంటర్ ఆన్సర్ షీట్ల

## ర్యాండమ్ చెకింగ్

జీరో మార్కుల నుండి 99 వరకు ఐదు స్లాట్లుగా విభజన

రీ వాల్యుయేషన్ చేయడం కష్టతరమని బోర్డు నిర్ణయం

19 కేంద్రాల్లో ప్రారంభమైన "రీ" వాల్యుయేషన్, కౌంటింగ్ ప్రక్రియ

అనంతరం ర్యాండమ్ ఆన్సర్ షీట్ల రీ వాల్యుయేషన్



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఇంటర్ పరీక్ష రాసిన సుమారు పది లక్షల మంది విద్యార్థుల ఆన్సర్ షీట్లను రీ వాల్యుయేషన్ చేయడం ఇబ్బందితో కూడుకున్న పని. దీంతో స్టూడెంట్లకు వచ్చిన మార్కుల్లో ఐదు స్లాట్లలో ర్యాండమ్ చెకింగ్ చేయాలని ఇంటర్ బోర్డు అధికారులు నిర్ణయించారు. ప్రధానంగా జీరో మార్కులు, 1 నుంచి పది మార్కులు, 25 నుంచి 35 మార్కులు, 60

మిగతా 2 లో



## దేశవ్యాప్తంగా బొగ్గు గనుల్లో

# ఒకే డ్రెస్‌కోడ్

### ఉద్యోగులతో పాటు ఆఫీసర్లకు అమలు

సామాజిక తేడాలను దూరం చేసేందుకె యూనిఫామ్

ఈ మేరకు కోలిండియా యాజమాన్యం నిర్ణయం

"దేశవ్యాప్తంగా బొగ్గు గనుల్లో పనిచేస్తున్న ఉద్యోగులతో పాటు ఆఫీసర్లకు ఇక నుంచి ఒకే రకమైన డ్రెస్‌కోడ్ అమలు కానుంది. మనమందరం ఒక్కటేననే భావనను తీసుకురావడంతో పాటు సామాజిక తేడాలను దూరం చేసేందుకు ఈ యూనిఫామ్ గుర్తుగా నిలుస్తుందని భావిస్తున్నారు. కార్మికుడి నుంచి చైర్మన్ వరకు ఒకే తీరు దుస్తులు వేసుకునేలా చర్యలు చేపట్టాలని ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో కోలిండియా యాజమాన్యం నిర్ణయించింది.

02



## సైనిక్ స్కూల్స్ తరహాలో పోలీస్ స్కూల్స్

ఈ మేరకు ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నేడు రంగారెడ్డి జిల్లాలో స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం

02

## పర్యాటక రంగంలో పెట్టుబడులకు చర్యలు

మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి

02

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

ప్రభాకర్ రావు పాస్ పోర్ట్ రద్దు

పోలీసులకు సమాచారం ఇచ్చిన పాస్ పోర్ట్ అథారిటీ

అమెరికాలో గ్రీన్ కార్డు నిరాకరించినట్లు సమాచారం



హైదరాబాద్, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రభాకర్ రావు పాస్ పోర్ట్ ను పాస్ పోర్ట్

మిగతా 2 లో

### సెస్సులతో రాష్ట్రాల పై

## కేంద్రం పెత్తనం



### పెంచిన పెట్రో, గ్యాస్ ధరలను వెనక్కి తీసుకోవాలి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

హైదరాబాద్, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): పెంచిన పెట్రో, గ్యాస్ ధరలను వెంటనే వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర ఇంధన శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరికి బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా భూటాన్, పాకిస్తాన్, శ్రీలంకలో కంటే ఇండియాలోనే పెట్రో రేట్లు ఎక్కువ ఉన్నాయని, ఇదేనా కేంద్రం చెప్పిన అచ్చేదిన్ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేగాక కేంద్ర ప్రభుత్వ పెట్రో సెస్ వలన రాష్ట్రాలకు జరుగుతున్న ఆర్థిక అన్యాయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ రాసిన లేఖలో పెట్రో రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోడీ ప్రభుత్వం

మిగతా 2 లో



## పీఎం మోదీపై సీఎం రేవంత్ విమర్శలు

రాహుల్ అంటే మోదీకి భయం

అందుకే లోక్ సభలో మైక్ ఇవ్వలే: సీఎం రేవంత్‌రెడ్డి

గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకిస్తూ "మోదీ" గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. దేశ యువత ఏకం కావాల్సిన టైమొచ్చిందన్నారు. యువతకు గాంధీ బాటలో నడుస్తూ మోదీ, గాడ్సేలను

మిగతా 2 లో

## తెలంగాణలో కులగణన తేల్చాం

### తెలంగాణలో 90 శాతం అణగారివర్గాలే

కులగణనకు మోదీ, ఆర్ ఎస్ ఎస్ వ్యతిరేకం

అణగారిన వర్గాలకోసమే మా పోరాటం : రాహుల్ గాంధీ

కులగణన అంటే మోదీ ఎందుకు భయం

కులగణనకు కట్టుబడి ఉన్నాం ఎవరు ఎంతున్నారో తేలాల్సిందే

99శాతం అణగారిన వర్గాల్లో సీఈఓలు, వ్యాపారులు లేరు

తెలంగాణలో కులగణన ప్రజల పరిస్తితిని అంచనా వేసింది

చిన్న చిన్న పనులతోనే 90 శాతం ప్రజలు బతుతుకున్నారు

కులగణనతోనే ప్రజలకు ప్రభుత్వ సాయం

తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్ ఇస్తున్నారు



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): అణగారిన వర్గాలకోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తున్నారు రాహుల్ గాంధీ. దేశవ్యాప్తంగా కులగణనకు కట్టుబడి ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో కులగణన చేపట్టాం. తెలంగాణ కులగణన దేశానికి రోల్ మోడల్ అన్నారు రాహుల్ గాంధీ. దేశవ్యాప్తంగా కులగణను చేపట్టాలని పార్లమెంట్ లో ప్రధాని మోదీ సమక్షంలో

మిగతా 2 లో

## ఆగంలో సీఎం రేవంత్ రెడ్డి పాలన



మంత్రులే మాట వినే పరిస్థితి లేదు

ధర్నాకు రేవంత్ పిలిచినా రాహుల్ గాంధీ రాలేదని ఎద్దేవా

సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్

02

## హెచ్ సీయూ భూముల విషయంలో తప్పు వాళ్లదే

### బీఆర్ఎస్ నేతలపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆరోపనలు



హైదరాబాద్, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): హెచ్ సీయూ భూములు తామే కాపాడినట్లు బీఆర్ఎస్ నేతలు సుద్దపూసలు మాట్లాడుతున్నారని కానీ అసలు తప్పు వాళ్లే చేశారని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. బుధవారం హెచ్ సీయూ భూముల విషయంలో చేవెళ్ల ఎంపీ

మిగతా 2 లో

### మాజీ గవర్నర్ తమిళిసై ఇంట్లో తీవ్ర విషాదం

తుదిశ్వాస విడిచినతండ్రి కుమారి అనంతన్

తండ్రి మృతదేహం ముందు మాజీ గవర్నర్ కన్నీటి పర్యంతం



02

# దేశవ్యాప్తంగా బొగ్గు గనుల్లో ఒకే డ్రెస్‌కోడ్



న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): దేశవ్యాప్తంగా బొగ్గు గనుల్లో పనిచేస్తున్న ఉద్యోగులతో పాటు ఆఫీసర్లకు ఇక నుంచి ఒకే రకమైన డ్రెస్‌కోడ్ అమలు కానుంది. మనమందరం ఒక్కటేననే భావనను తీసుకురావడంతో పాటు సామాజిక తేడాలను దూరం చేసేందుకు ఈ యూనిఫామ్ గుర్తుగా నిలుస్తుందని భావిస్తున్నారు. కార్మికుడి నుంచి చైర్మన్‌వరకు ఒకే తీరు దుస్తులు వేసుకునేలా చర్యలు చేపట్టాలని ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో కోలిండియా యాజమాన్యం నిర్ణయించింది. కోలిండియా, సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులు ఒకే రకమైన వేతనాలు, ప్రయోజనాలు పొందుతున్నారు. అదే విధంగా యూనిఫాం డ్రెస్ కోడ్ కూడా ఒకే రకంగా ఉండాలని కోలిండియా స్థాయి ప్రత్యేక కమిటీ భావించింది. దుస్తులు కొనుగోలు చేసుకునే చాన్స్ ఉద్యోగులకే కోలిండియా యాజమాన్యం ప్రత్యేక కమిటీ తీసుకున్న నిర్ణయం ప్రకారం ఉద్యోగులే స్వయంగా యూనిఫాంకు బట్టలు కొనాల్సి ఉంటుందని పేర్కొంది. పురుషులకు నేవీ బ్లూ ప్యాంట్, స్కైబ్లూ షర్ట్, మహిళా సిబ్బందికి మెరూన్ కలర్ కుర్తా, బ్లాక్ కలర్ సల్వార్, దుపట్టా లేదంటే మెరూన్ బ్యాక్‌గ్రౌండ్ శారీ, బ్లాక్‌కలర్‌బ్లౌజ్‌ధరించాలని నిర్ణయించారు. దీంతో పాటు కాంట్రాక్ట్ కార్మికులకు డ్రెస్ కోడ్ కూడా అమలు చేయనున్నారు. యాజమాన్యం కొనుగోలు చేస్తే క్వాలిటీ ప్రమాణాల్లో తేడా ఉంటుందని, ప్రత్యేక కమిటీ సూచించిన రంగులో దుస్తులను కొనుగోలు చేసుకునే చాన్స్ ఉద్యోగులకు కల్పించింది.

ఫ్యాబ్రిక్ నాణ్యతను దృష్టిలో ఉంచుకుని రేమండ్, రామ్‌రాజ్‌కాటన్, అరవింద్‌లిమిటెడ్, లూయిస్ ఫిలిప్, వర్ధమాన్ టెక్స్‌టైల్, బ్లాక్‌బెర్రీ, విస్పాన్ ఇండియా, ట్రైడెంట్‌గ్రూప్ వంటి కంపెనీలు తీసుకోవాలంటూ పేర్కొంటోంది. ఈ యూనిఫాం కోసం ప్రతి ఉద్యోగికి సంవత్సరానికి ఒకసారి రూ.10,500 చెల్లించాలని, నెలకు రూ.185 వాషింగ్‌అలవెన్సు కింద ఇవ్వనునట్లు కోలిండియా తెలిపింది. సింగరేణి కంపెనీ ఉద్యోగులు ఇప్పటికే నేవీ బ్లూ యూనిఫాం ధరిస్తున్నప్పటికి అందరు వాడటంలేదు. కోలిండియాలో కాంట్రాక్ట్ కార్మికులతో కలిపి మొత్తంగా 3,69,000 ఉద్యోగులు, ఆఫీసర్లు పనిచేస్తుండగా సింగరేణిలో సుమారు 44వేల మంది ఉద్యోగులు, ఆఫీసర్లు, మరో 25వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. వీరంతా త్వరలో కొత్త డ్రెస్‌కోడ్ ను అనుసరించనున్నారు.

## సైనిక్ స్కూల్స్ తరహాలో పోలీస్ స్కూల్స్



రంగారెడ్డి, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): సైనిక్ స్కూల్స్ తరహాలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా పోలీస్ స్కూల్స్ తీసుకొస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభించనున్నారు. ఈరోజు ఉదయం 9:45 గంటలకు రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో ఈ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగబోతుంది. ఈ ఓపెనింగ్‌కు సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలువురు మంత్రులు హాజరుకానున్నారు. ఈ మేరకు అధికారులు తగిన ఏర్పాట్లు పరిశీలిస్తున్నారు.

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభించడంపై హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశంసించారు. ఈ మేరకు ఆయన తాజాగా ఒక వీడియో విడుదల చేశారు. పోలీస్ లైఫ్ అనేది చాలా కష్టంతో కూడుకున్నదని, వారి డ్యూటీల కారణంగా కుటుంబంతో తక్కువ సమయం గడపాల్సి వస్తుందన్నారు. ఇక, ఈ స్కూల్స్‌లో 50% అడ్మిషన్స్ అమరుల పిల్లలు, హోంగార్డ్స్, కానిస్టేబుల్స్ నుంచి ఐపీఎస్ ర్యాంకు అధికారుల పిల్లల వరకు రిజర్వ్ ఉంటుందని తెలిపారు. మరో 50% అడ్మిషన్స్ నాన్ పోలీస్ పిల్లలకు(సివిలియన్) ఉంటాయని తెలిపారు. ఈ స్కూల్స్‌లో ఫీజులు కూడా రిజనబుల్‌గా ఉంటాయని చెప్పుకొచ్చారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లో ఇంటర్నేషనల్ లేవల్ ఎడ్యుకేషన్, సీబీఎస్‌సీ సిలబస్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. అలాగే స్పోర్ట్స్, తర్వాతి తరానికి క్రమశిక్షణ, నాయకత్వ విలువలు నేర్పించేలా కృషి చేస్తారని వెల్లడించారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభం కానున్న నేపథ్యంలో, ప్రతి చిన్న అంశాన్ని పరిశీలించటం, 1200కిపైగా అతిథులు హాజరవుతుండటంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంలో ఎంతో బిజీగా ఉన్నామని ఆయన తెలిపారు. ఎంతోమంది చిన్నారులకు ఉజ్వలమైన భవిష్యత్‌ను అందించే ఈ పాఠశాల తెలంగాణ పోలీస్ శాఖ చరిత్రలోనే అతిపెద్ద మైలురాయని తెలంగాణ పోలీసులు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

## పర్యాటక రంగంలో పెట్టుబడులకు చర్యలు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): పర్యాటక రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఇందులో భాగంగా ఈరోజు ముంబైలో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించనున్నారు. ముంబై పోవై లేక్‌లో (8 నుంచి 10వ తేదీ వరకు) జరుగుతున్న 20వ దక్షిణాసియా హోటల్ ఇన్వెస్ట్మెంట్ కాన్ఫరెన్స్ %ఒ% వర్క్ షాప్ లో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొననున్నారు. ఇన్వెస్టర్లకు మెరుగైన రాయితీలు కల్పించి పూర్తి సహకారం అందిస్తామని మంత్రి జూపల్లి భరోసా కల్పించనున్నారు. తెలంగాణ నూతన పర్యాటక పాలసీతో పాటు ఎకో, టెంపుల్, మెడికల్ టూరిజంలో ఉన్న అవకాశాలను మంత్రి వివరించనున్నారు. ఆతిథ్య రంగంలో పెట్టుబడుల అవకాశాలను వివరించి ఇన్వెస్టర్లను తెలంగాణకు మంత్రి జూపల్లి ఆహ్వానించనున్నారు. పర్యాటక రంగంలో రూ. 15 వేల కోట్ల పెట్టుబడులను సమీకరించడం తద్వారా 3 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ సందర్భంగా తెలిపారు.

## ఐదు స్లాట్లలో ఇంటర్ ఆన్సర్ షీట్ల ర్యాండమ్ చెకింగ్

మొదటి పేజీ తరువాయి

నుంచి 70 మార్కులతో పాటు 95 మార్కుల నుంచి 99 మార్కులు వచ్చిన వారివి ఎంపిక చేయాలని డిసైడ్ అయ్యారు. రాష్ట్రంలోని 19 స్పాట్ కేంద్రాల్లో మంగళవారం రీ వాల్యుయేషన్, రీ కౌంటింగ్ ప్రక్రియ మొదలైంది. మూడు రోజుల పాటు ఇది పూర్తికాగానే, మరో మూడు రోజులు ర్యాండమ్ ఆన్సర్ షీట్లను రీ వాల్యుయేషన్ చేయించనున్నారు. వీటితో పాటు అన్ని సబ్జెక్టుల్లో మంచి మార్కులతో పాసై ఒక సబ్జెక్టులో ఫెయిలైతే ఆ సబ్జెక్ట్ ఆన్సర్ షీట్లను మరోసారి వాల్యుయేషన్ చేయనున్నారు. కాగా, రీ వాల్యుయేషన్ ప్రక్రియలో ఇంటర్ విద్యార్థికి ఒక సబ్జెక్టులో 33 మార్కులు రాగా రీ వాల్యుయేషన్ లో 36 మార్కులు వచ్చినట్టు ఓ క్యాంప్ ఆఫీసర్ తెలిపారు. అయితే, ప్రైవేటు కాలేజీ లెక్చరర్ ఈ పేపర్ వాల్యుయేషన్ చేసినట్టు గుర్తించినట్టు చెప్పారు. అయితే, రీ వాల్యుయేషన్ నిర్ణయంతో కొందరు విద్యార్థుల మార్కుల్లో మార్పులు వచ్చే అవకాశం ఉంది. కాగా, ఈ నెల 25 వరకు ఫలితాలు ఇవ్వాలని ఇంటర్ బోర్డు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## ఆగంలో సీఎం రేవంత్ రెడ్డి పాలన

సంగారెడ్డి, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. రేవంత్ పాలన ఆగమయ్యిందన్నారు. మంత్రులే ఆయన మాట వినే పరిస్థితి లేదన్నారు. ఢిల్లీలో ధర్నాకు రేవంత్ పిలిచినా రాహుల్ గాంధీ రాలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ తెలంగాణను నిలబెడితే, రేవంత్ పడగొట్టారని విమర్శించారు. తెలంగాణ మొత్తం కేసీఆర్ వైపు చూస్తోందన్నారు హరీశ్ రావు. సంగారెడ్డిలో బీఆర్ఎస్ సమావేశంలో మాట్లాడిన హరీశ్ రేవంత్ రెడ్డి పాలన గురించి ప్రజలకు అర్థమైంది. ఎల్ ఆర్ ఎస్ పేరుతో వసూళ్లు చేస్తున్నారు. 14 వేల కోట్ల రూపాయలను రైతులకు ఇవ్వకుండా రైతులను మోసం చేశారు. రైతు రుణమాఫీ, 4వేల ఫించను, సంక్షేమ పథకాలన్నీ మూలన పడ్డాయి. 13 లక్షల పేదల పిల్లలకు కళ్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత కేసీఆర్ ది. రేవంత్ రెడ్డి మాయ మాటలతో మోసం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జీఎస్టీ గ్రోత్, స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్,ఇతర ఆదాయాలు తగ్గిపోయాయి. కేసీఆర్ చెట్లు పెడితే రేవంత్ రెడ్డి చెట్లు నరికిండు. చివరికి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 4వందల ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని, అడవిలోని మూగజీవులను చంపిన శాపం రేవంత్ దే. కేసీఆర్ ది సాగు భాష రేవంత్ రెడ్డి దీ చావు భాష. ఢిల్లిలో ధర్నా,సమావేశం పెడితే రేవంత్ రెడ్డి పిలిస్తే రాహుల్ గాందీ రాలేదు. రేవంత్ పాలన ఆగమాగం అయ్యింది. మంత్రులే ఆయన మాట వినే పరిస్థితి లేదు. దేవుడి మీద ఒట్టు పెట్టి దేవుడినే మోసం చేసిన చరిత్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది. రియల్ ఎస్టేట్ వ్యాపారం మొత్తం కునారిల్లిపోయింది. అన్ని వర్గాలు దివాళా తీశారు. మెట్రో రైలు, ఫార్మా ప్రాజెక్టులు ముందుకు సాగటం లేదు. కాంగ్రెస్ పాలనలో తాగునీరు, కరెంటు కష్టాలు మొదలయ్యాయి. ఏడాది తిరగకుండానే 1లక్షా50 వేల కోట్ల రూపాయల అప్పు తీసుకొచ్చారు. తెలంగాణ ను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ ది. పదేళ్ల కేసీఆర్ పాలన దేశంలో నంబర్ వన్ గా మారింది. ధాన్యాగారంగా మారింది. ప్రజలు ప్రస్తుతం కేసీఆర్ ను కోరుకుంటున్నారు. వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి అని హరీశ్ అన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

మొదటి పేజీ తరువాయి

అథారిటీ ఆఫ్ ఇండియా రద్దు చేసింది. ఈ మేరకు ప్రభాకర్ రావు పాస్ పోర్ట్ రద్దు చేసినట్లు హైదరాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. ఈ కేసులో ప్రభాకర్ రావుపై ఇప్పటికే రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయిన సంగతి తెలిసిందే. ప్రభాకర్ రావు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. ఈ కేసులో కీలకంగా మారిన ఆయనను భారతదేశానికి తిరిగి తీసుకురావడానికి తెలంగాణ పోలీసులు ఇంటర్‌పోల్ సహాయంతో ప్రయత్నిస్తున్నారు. తాజాగా ప్రభాకర్ రావు పాస్ పోర్ట్ రద్దు కావడంతో అమెరికాలో ప్రభాకర్ రావుకు గ్రీన్ కార్డు నిరాకరించినట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఆయనను విచారించేందుకు అమెరికా కాన్సులేట్, కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహకారంతో ప్రభాకర్ రావును ఇండియాకు రప్పించేందుకు పోలీసులు స్పీడ్ పెంచారు. మొన్నటి వరకు ఈ కేసులో మరో కీలక నిందితుడిగా ఉన్న ఐ-న్యూస్ ఎండీ శ్రవణ్ కుమార్ కొద్ది రోజుల క్రితం పోలీసుల విచారణకు హాజరయ్యారు. కాగా ప్రభాకర్ రావు తో పాటు శ్రవణ్ వారు పాస్ పోర్టు ను కూడా రద్దు చేసినట్లు తెలుస్తుంది.

## తెలంగాణలో కులగణన తేల్చాం

మొదటి పేజీ తరువాయి

లేవనెత్తాం. కులగణనకు మోదీ, ఆర్ ఎస్ ఎస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. కులగణన అంటే మోదీకి ఎందుకు అంత భయం అని రాహుల్ గాంధీ అన్నారు. దేశంలో ఎవరు ఎంత శాతం ఉన్నారో తేలితేగానీ అణగారిన వర్గాలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందుతాయని రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ కులగణన చేపట్టింది. కులగణన తెలంగాణ ప్రజల పరిస్థితిని అంచనా వేసింది. చిన్న చిన్న పనులతోనే 90 శాతం మంది ప్రజలు బతుకుతున్నారు. 99శాతం అణగారిన వర్గాల్లో ఒక్కరూ కూడా సీఈఓలు, వ్యాపారులు లేరని అన్నారు. కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందన్నారు. కులగణనతో ప్రజలకు ప్రభుత్వ సాయం అందుతుందన్నారు రాహుల్ గాంధీ. ప్రధాని మోదీపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో ప్రతీ వ్యవస్థపై మోదీ టీం దాడి చేస్తోందన్నారు. మోదీ 24 గంటలు దళితులు, ఆదీవాసీలు, ఓబీసీల గురించి మాట్లాడుతారు కానీ చేసిందేమీ లేదన్నారు. అదానీ, అంబానీ కంపెనీల్లో పెద్ద పోస్టుల్లో ఒక్క దళితుడైనా ఉన్నాడా అని ప్రశ్నించారు. దేశంలో ప్రముఖ కంపెనీలన్నీ అదానీవే మోదీ మిత్రులకే దేశ సంపదను దోచిపెడుతున్నారని అన్నారు. ట్రంప్ తన స్నేహితుడు అని చెప్పుకుంటున్న మోదీకి టారీఫ్ లతో భారత్ పై దాడి చేస్తున్నా చూస్తూ కూర్చున్నారని రాహుల్ గాంధీ విమర్శించారు. 26 శాతం సుంకాలు విధించినా మోదీ ఎందుకు సైలెంట్ గా ఉన్నారని ప్రశ్నించారు. ట్రంప్ సుంకాలతో దేశ ఆర్థిక వ్యవస్థ తీరని నష్టంఅన్నారు రాహుల్ గాంధీ. ఇక మోదీ నేతృత్వంలోని బీజేపీ ఎలా గెలిచిందో మహారాష్ట్ర ప్రజలను అడిగితే తెలుస్తుందన్నారు రాహుల్ గాంధీ. మహారాష్ట్ర ఓటర్ లిస్ట్ ఇవ్వమని ఈసీని కోరితే ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ ఖూని చేసిందన్నారు.

## పీఎం మోదీపై సీఎం రేవంత్ విమర్శలు

మొదటి పేజీ తరువాయి

ఓడించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అంటే ప్రధాని మోదీకి భయం. మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతడనే లోక్ సభలో రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వంలో మోదీకి, అమిత్ షాకు ఉద్యోగాలు వచ్చాయి తప్పా నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. నెహ్రూ నేతృత్వంలో పటేల్ నిజాం నుంచి తెలంగాణకు విముక్తి కలిగించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అందుకే తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ గాడ్సే సిద్ధాంతాలను సాగిస్తున్నారు. కాంగ్రెస్ గాంధీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తుంది.దేశ యువత ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన టైం వచ్చిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశంలో మోదీ పాలన వైఫల్యం స్పష్టంగా కనిపిస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. మోదీపాలన పూర్తిగా విఫలమయ్యారు. అందుకు మణిపూర్ సంక్షోభమే నిదర్శనమన్నారు. మోదీకి అధికారం కట్టబెడితే రైతులను మోసం చేశారని విమర్శించారు. మూడు రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను తెచ్చి రైతులను వంచించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా భారత్ జోడో యాత్ర నిర్వహించారు. యాత్రలో సందర్భంగా మహిళలు, యువత, రైతులకు అనేక హామీలు ఇచ్చారు. హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నారు. రాహుల్ గాంధీ బాటలో తెలంగాణ ప్రభుత్వం సాగుతోందన్నారు. అందులో భాగంగా రైతులకు కిచ్చిన హామీలను నెరవేర్చిందన్నారు. ఏకకాలంలో రైతులకు 2లక్షల రుణమాఫీ చేసిందన్నారు.



## సెస్సులతో రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం

మొదటి పేజీ తరువాయి

తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతూ రాష్ట్రాల హక్కులను కబళిస్తోందని కేటీఆర్ ఆరోపించారు.



**సెస్సులతో రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం**

వసూలైన సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా తమ సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారని మండిపడ్డారు. పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు మోదీ ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతుంటే అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తుందన్నారు. ఇంధన ధరల్లో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన దేశాల్లో ఒకటిగా మనదేశం నిలిచిందన్న కేటీఆర్. భూటాన్, పాకిస్తాన్, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంకలో కూడా పెట్రో, డిజిల్, ఎల్‌పీజీ ధరలు భారత్ లో కంటే చౌకగా ఉన్నాయని ఎద్దేవా చేశారు.

**ఇదేనా మోడీ చెప్పిన అచ్చేదిన్.**

ఇక ఎల్పీజీ సిలిండర్ ధర రూ.1,100 దాటడం పేద, మధ్యతరగతి ఆడపడుచులకు భరించలేని భారంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన ఒక క్రూరమైన జోక్ గా మారిందని, ఒకప్పుడు ఉజ్వల యోజన కింద సిలిండర్లు తీసుకున్న మహిళలు, పెరిగిన గ్యాస్ ధరలతో మళ్లీ కట్టెలపైనే వంట చేస్తున్నారని చెప్పారు. కేంద్రం పెంచుతున్న పెట్రోల్ గ్యాస్ ధరల వలన పేద ప్రజల జేబులు ఖాళీ అవుతుండగా ఆయిల్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు చేరుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ధరలు స్థిరంగా ఉంచి, ఓట్ల పండగ అయిపోగానే పెంచడం ప్రజల్ని వంచించడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నన్స్ అన్న కేంద్ర ప్రభుత్వ నినాదం మాక్సిమం టాక్సేషన్, మినిమం రిలీఫ్ గా మారిందని విమర్శించారు. ఇక మోడీ చెప్పిన అచ్చే దిన్ అంటే ఈఎంఐలు కట్టలేక, ఇంధన బిల్లుల భారం భరించలేక మిడిల్ క్లాస్ సతమతమవడం, సిలిండర్ తెచ్చుకోవాలా?, సరుకులు కొనుక్కోవాలా? అన్న మీమాంసలో పేదలు ఉండిపోవడం, రాష్ట్రాలు తమ స్వయంప్రతిపత్తిని కోల్పోవడమేనా అని ప్రశ్నించారు.

**ఆ సెస్‌లను పూర్తిగా రద్దు చేయాలి.**

అంతేగాక ఇంధన ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని, కేంద్ర ఎక్సైజ్ సుంకాలను గణనీయంగా తగ్గించి, రాష్ట్రాలకు ఇవ్వని సెస్‌లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ క్రూడ్ ధరలకు అనుగుణంగా పారదర్శక ధరల విధానం అమలు చేయాలని, ఇంధన పన్నులు, సెస్ వినియోగం, ఆదాయ వాటా వివరాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయాలని అన్నారు. ఆర్థిక కేంద్రీకరణ విధానాలను విడనాడి, నిజమైన సహకార ఫెడరలిజాన్ని పునరుద్ధరించాలని సూచించారు. దేశ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన సమయం కేంద్రప్రభుత్వానికి వచ్చిందని, ఆకట్టుకునే నినాదాల వెనుక దాక్కోవడం మాని, అసలైన పని చేయాలని కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు.

## హెచ్ సీయూ భూముల విషయంలో తప్పు వాళ్లదే

మొదటి పేజీ తరువాయి



కొండా విశ్వేశ్వర్ రెడ్డి నివాసంలో తెలంగాణ బీజేపీ ఎంపీలు సమావేశం అయ్యారు. ఈ మీటింగ్ కు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రఘునందన్ రావు, ఈటల రాజేందర్ తో పాటు హెచ్ సీయూ వీసీ జగదీశ్వర్ రావు హాజరయ్యారు. హెచ్ సీయూ భూములకు సంబంధించిన లీగల్ అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు సెంట్రల్ యూనివర్సిటీతో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 534 ఎకరాలు తీసుకుంటూ అగ్రిమెంట్ చేసుకుందని దాంట్లో 397 ఎకరాలు మాత్రమే తిరిగి యూనివర్సిటీ పేరుమీదకు బదలాయించిందని మిగతా 137 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేయలేదన్నారు. అయితే యూనివర్సిటీకి ఇవ్వాల్సిన 134 ఎకరాలను కేసీఆర్ టీఎన్జీవోలకు ఇచ్చారని అన్నారు. నిజంగా బీఆర్ఎస్ కు విద్యార్థులపై, యూనివర్సిటీపై ప్రేమ ఉంటే ఆరోజే ఆ 134 ఎకరాలను యూనివర్సిటీకి ఇవ్వాల్సింది ఇవ్వకుండా ఇప్పుడు ఆ తప్పును ఇతరుల మీదకు నెట్టే ప్రయత్నాలను బీఆర్ఎస్ చేస్తోందని మండిపడ్డారు. టీఎన్జీవోలకోసం భూమి ఇచ్చి ఇక్కడ రోడ్డు వేస్తే దానిపై యూనివర్సిటీ కోర్టుకు వెళ్తే కేసు ఓడిపోయారు. దీనిపై సుప్రీంకోర్టులో కొట్లాడుతున్నారు.

**రేవంత్ రెడ్డి ఆ పని చేయాలి:**

రేవంత్ రెడ్డి పాలన నిజంగా ఇందిరమ్మ రాజ్యమే అయితే, ఆయన నోటి వెంట వచ్చేవి సత్యాలే అయితే నాడు కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్ సీయూకు ఇచ్చిన 2,324 ఎకరాల భూమికి పెన్సింగ్ వేసి విద్యార్థులను కాపాడాలన్నారు. కేసులు ఎత్తివేశామని పైపైన నటించే కార్యక్రమాలు మానుకోవాలన్నారు. హెచ్ సీయూకు 2,185 ఎకరాల భూమి మాత్రమే ఉందని మిగతా 400 ఎకరాలు కూడా హెచ్ సీయూకు చెందినదే అని అయితే అది కోర్టు పరిధిలో ఉందని 2012లో నాటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రాశారన్నారు. ఇవాళ కోర్టు ఆ భూమి ప్రైవేట్ వ్యక్తులది కాదని కోర్టు తేల్చింది. అలాంటప్పుడు ఆ భూమి హెచ్ సీయూకు చెందిన భూమి అవుతుంది కదా అని రఘునందన్ రావు ప్రశ్నించారు. 2012లో కలెక్టర్ రాసినట్లుగా హెచ్ సీయూ భూములు ఏవో వాటిని యూనివర్సిటీకి ఇచ్చేస్తే ఈ పంచాయితే లేదన్నారు. ఈ భూముల వెనుక కేటీఆర్ చెబుతున్న స్కామ్ వివరాలు బయటపెట్టనివ్వండి అప్పుడు మాట్లాడుదామన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు దేశం దాటి పారిపోవడం లేదన్నారు. హెచ్ సీయూ విద్యార్థులకు అండగా ఉంటామని ఇక్కడ చర్చించిన విషయాలను పార్టీ పెద్దల దృష్టికి తీసుకువెళ్తామన్నారు.

## తెలంగాణ, ఏపీకి కేంద్రం గుడ్ న్యూస్



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణ, ఏపీకి కేంద్రం గుడ్ న్యూస్ తెలిపింది. విభజన సమస్యలపై దృష్టి పెట్టిన కేంద్ర హోంశాఖ రెండు రాష్ట్రాల మధ్య కనిక్టివిటీకి పెంచేందుకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే నిర్మించాలని నిర్ణయించింది. హైదరాబాద్-అమరావతి మధ్య గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా కసరత్తుల ప్రారంభించింది. రోడ్డు నిర్మాణానికి తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డీపీఆర్‌లు రెడీ చేసి ప్రక్రియ ప్రారంభించనుంది. మరోవైపు త్వరలోనే అమరావతి రింగ్ రోడ్డు ప్రారంభంకానుంది. ఈ రోడ్డుకు ఉత్తరభాగం నుంచి హైవే నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.

## మాజీ గవర్నర్ తమిళిసై ఇంట్లో తీవ్ర విషాదం





తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మాజీ గవర్నర్, తమిళనాడు బీజేపీ కీలక నేత అయిన తమిళిసై సౌందరరాజన్ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న తమిళిసై తండ్రి కుమారి అనంతన్ బుధవారం తుదిశ్వాస విడిచారు. ఆయన తమిళనాడులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతగా గుర్తింపు పొందారు. 2021లో తమిళిసై తల్లి మరణించగా తాజాగా తమిళిసై తండ్రి కూడా మరణించారు. అయితే తండ్రి మృతదేహం ముందు మాజీ గవర్నర్ కన్నీటి పర్యంతం అయ్యారు. తన తండ్రిపై పడుకొని లే నాన్నా అంటూ ఏడుస్తూ కనిపించారు. ఈ విషాద సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో బీజేపీ నేతలతో పాటు కాంగ్రెస్ నేతలు ఆయన మృతికి సంతాపం తెలుపుతున్నారు. కాగా ఈ సమాచారం అందుకున్న తమిళనాడు సీఎం స్టాలిన్ తమిళిసై నివాసానికి చేరకొని కుమారి అనంతన్ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.

## ఆత్మకూరును రెవిన్యూ డివిజన్ గా వెంటనే ప్రకటించాలి..

సీనియర్ న్యాయవాదులు డిమాండ్..



ఆత్మకూర్ ఏప్రిల్ 09 తీన్మార్ న్యూస్: - అన్ని అర్హతలు ఉన్నా ఆత్మకూరును వెంటనే రెవిన్యూ డివిజన్ గా ప్రకటించి న్యాయం చేయాలని ప్రముఖ న్యాయవాదులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో ప్రముఖ సీనియర్ న్యాయవాదులు వై తిప్పారెడ్డి,నారాయణ గౌడ్,అలాగే అధ్యక్షులు జీకే రాములు, ఉపాధ్యక్షులు దివాన్ జి అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి ముక్తేశ్వర్ మాట్లాడుతూ.. వందల ఏళ్ళుగా రాజుల సంస్థానంగా విరాజిలిన ఆత్మకూరు తాలూకా కేంద్రంగా కొనసాగి ధన్వాడ, దేవరకద్ర, నర్వ, ఆత్మకూరు, అమరచింత, చిన్నచింతకుంట, మండలాలకు ప్రజలకు విశేష సేవలు ఇక్కడి నుంచి లభించాయని అన్నారు. ఆత్మకూరును రెవెన్యూ డివిజన్ గా చేస్తామని గత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారని అలాగే ఎన్నికల ప్రచారం సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఆత్మకూరును రెవిన్యూ డివిజన్ గా చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అసెంబ్లీలో ఇదివరకే రెండుసార్లు ఆత్మకూరులో రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని డిమాండ్ చేయడంతో పాటు సభా దృష్టికి తీసుకువెళ్లడంతో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు ఆదేశాలు ఇస్తామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆత్మకూరును రెవిన్యూ డివిజన్ గా చేయాలని బలమైన సంకల్పంతో ముందుకు వెళుతున్నారని ఆయనకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. చిన్నచింతకుంట, ఆత్మకూరు, అమరచింత, నర్వ, మండలాలతో కలిపి రెవెన్యూ డివిజన్ గా ప్రకటిస్తే తెలంగాణ రాష్ట్రంలోనే ఒక అద్భుతమైన డివిజన్ కేంద్రంగా ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే తొలి ప్రాజెక్టు అయినా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఇక్కడే ఉందని అలాగే దిగువ జూరాల జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం, శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి వారి దేవస్థానం, చంద్రఘడ్ కోట, పోలీస్ సిఐ, ఎక్సైజ్ సీఐ, ఐసిడిఎస్ క్లస్టర్, కార్యాలయాల తో పాటు పలు కార్యాలయాలు ఇక్కడే ఉండడంతోపాటు ఎంతో అనువైన ప్రభుత్వ స్థలాలు ఎకరాల్లో ఉన్నాయని గుర్తు చేశారు. ఆత్మకూరును రెవిన్యూ డివిజన్ గా చేసేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని ఇతర ఏ ప్రాంతాలకు ఈ అర్హతలు గాని అవకాశాలు గాని లేవని ఈ విషయంపై అన్ని పార్టీలు ఏకమై మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి తో కలిసి ముందుకు వెళదామని నీ రెవిన్యూ డివిజన్ ను సాధించుకుందామని పిలుపునిచ్చారు.


## మూలమల్లలో చలివేంద్రం ప్రారంభం

మొదటిరోజు అంబలిని పంపిణీ



ఆత్మకూర్ ఏప్రిల్ 09 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలో అంబేద్కర్ యూత్ మరియు భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం రోజు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎండాకాలం తీవ్ర దృష్ట్యామూలమల గ్రామం మీదుగా జూలైలో ప్రాజెక్టుకు ఎంతోమంది వెళుతుంటారు కావున మూలమల్ల గ్రామంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ప్రయాణికులు గ్రామ ప్రజలు తమ దాహాని తీర్చుకోవడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన అంబేద్కర్ యూత్ ను మరియు భగత్ సింగ్ యూత్ ను గ్రామ ప్రజలు అభినందించారు. మొదటి రోజు అంబలిని పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు అంబేద్కర్ మరియు భగత్ సింగ్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమందడిలో రేషన్ షాప్ తనిఖీ చేసిన తాహసిల్దార్ సరస్వతి



పెద్దమందడి తీన్మార్ న్యూస్ ఏప్రిల్ 09 : వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రంలోని బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రేషన్ షాపులను తాహసిల్దార్ సరస్వతి తనిఖీ చేశారు. రేషన్ షాప్ రెండు. 18వ రేషన్ షాపు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ... రేషన్ షాప్ డీలర్లు సమయపాలన పాటించి రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేయాలని అన్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు తప్పనిసరిగా రేషన్ షాపు తెరచి ఉండాలని అన్నారు. రేషన్ కార్డు నబిదారులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. గతం నెలల దొడ్డిబియ్యం స్టాకును కూడా పరిశీలించారు. అన్ని గ్రామాలలో రేషన్ షాపుల్లో సున్న బియ్యం ఇవ్వడం జరిగిందని అన్నారు. రేషన్ లభించాలని అన్నారు రేషన్ షాప్ ముందు తప్పనిసరిగా బోర్డు కలిగి ఉండాలి. పనిచేసే వేళలు మరియు రేషన్ షాప్ నెంబరు డీలర్ పేరు ఉన్న బోర్డును అక్కడ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా తూకాలను పరిశీలించారు వారితో పాటు ఆర్ఐ గణేష్ పెద్దమందడి డీలర్ షాప్ రెండు నాగరాజు కూడా పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి



ములుగు, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): బుధవారం ములుగు మండల కేంద్రంలోని లీలా గార్డెన్ లో యాద కరుణ -శ్రీనివాస్ గుప్త ల కుమారుడు నిఖిల్-వైష్ణవి నూతన వధూవరులను ఆశీర్వదించిన ములుగు మాజీ జడ్పీ చైర్మన్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి ములుగు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోటి చంద్రమౌళి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రాసమాల సురేందర్ తాడువాయి మాజీ జెడ్పిటిసి రామసయరామ సహాయం శ్రీనివాస్ రెడ్డి గండి కుమార్ ఉయ్యాల భద్రయ్య జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్సీయూ భూముల వేలాన్ని నిలిపివేయాలి

### విద్యార్థులపై అణిచివేత చర్యలను నిలిపివేయాలి

### ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్.



హనుమకొండ, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను పరిరక్షించాలంటూ డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం డిఎస్ఎ రాష్ట్ర కో కన్వీనర్ మున్నా గణేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య వక్తలుగా జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ మారేడు వెంకట్ దాస్ లు పాల్గొని మాట్లాడుతూ 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో 369 మంది విద్యార్థుల త్యాగ ఫలితంగా ఏర్పడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ఆనాటి ఇందిరాగాంధీ ప్రభుత్వం 2324 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించిందని, పార్లమెంట్ చట్టం ప్రకారం అప్పటి రాష్ట్రపతి ఉత్తరువులో భాగంగా ఏర్పడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించిన ఈ భూమిని కేవలం విద్యారంగ అభివృద్ధికి మాత్రమే ఉపయోగించాలన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ గతంలో హైదరాబాద్ పట్టణానికి దూరంగా ఉన్నదని కానీ, కాలం గడిచిన కొలది అది పట్టణ కేంద్రానికి మధ్యలోకి వచ్చిందని దానితో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై ప్రైవేటు పెట్టుబడిదారుల కన్ను పడిందని, అంతేకాకుండా నాటి ఆంధ్ర పాలకులు తెలంగాణ ప్రాంతంపై కొనసాగించిన వివక్ష అణిచివేత చర్యలలో భాగంగా 400ఎకరాల భూములను రకరకాల కంపెనీలు, సంస్థలకు గత ప్రభుత్వాలు అప్పనంగా అప్పగించాయన్నారు. అలాగే 2004 సంవత్సరంలో చంద్రబాబు ప్రభుత్వం ఐఎంజి భారత్ అనే ప్రైవేట్ కంపెని కి 400 ఎకరాల భూమిని కేటాయిస్తూ చేసుకున్న ఒప్పందాన్ని 2006 సంవత్సరంలో వై.యస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిన తర్వాత ఆ ప్రైవేట్ సంస్థ ప్రభుత్వ నిర్ణయంపై హైకోర్టు, సుప్రీంకోర్టులలో సవాల్ చేసిందని, పై రెండు ఉన్నత న్యాయస్థానాలు ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తూ 2024 సంవత్సరంలో తీర్పునిచ్చాయి. తదనంతరం అట్టి కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని TGIICకు అప్పగించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కంచె చేను మేసినట్లుగా యూనివర్సిటీ భూములను అభివృద్ధి చేస్తామని బుకాయిస్తున్నదని, విద్యారంగ అభివృద్ధి కోసం, భవిష్యత్ తరాల అవసరం కోసం యూనివర్సిటీ భూములను కాపాడవలసిన బాధ్యత కలిగిన ప్రభుత్వమే నేడు అందుకు విరుద్ధంగా ప్రైవేట్ కంపెనీలకు అప్పజెప్పడానికి పూనుకోవడం అన్యాయం, అక్రమమని రేవంత్ రెడ్డి ప్రభుత్వం యొక్క కపట నాటకాన్ని, మోసాన్ని బట్టబయలు చేసిన యూనివర్సిటీ విద్యార్థులపై అణిచివేత చర్యలకు పూనుకోవడాన్ని తెలంగాణ సమాజం సహించదని వారన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ శ్రవణ్, కో కన్వీనర్ గణేష్ లు మాట్లాడుతూ నాటి ఆంధ్రపాలకుల బాటలోనే నడుస్తున్న నేటి తెలంగాణ పాలకుల ఎత్తులను జిత్తులను తెలంగాణ ప్రజలు చిత్తు చేస్తారని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అట్టి 400 ఎకరాల యూనివర్సిటీ భూములను వెంటనే తిరిగి యూనివర్సిటీకి అప్పగించాలని, అదేవిధంగా 1975 సంవత్సరంలో ఇందిరా గాంధీ ప్రభుత్వం కు కేటాయించిన 2324 ఎకరాల భూమిని సర్వే చేసి యూనివర్సిటీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి హక్కులు దాఖలు పరచాలని డిమాండ్ చేసారు. అంతే కాకుండా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను రక్షించుకోవడానికి ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, బుద్ధి జీవులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు, సామాజిక ప్రజా సంఘాలు, మహిళ సంఘాలు పెద్ద ఎత్తున కదిలి సంఘటిత పోరాటం చేయవలసిన అవసరం ఉందని, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పోరాటానికి మద్దతు ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు లింగారెడ్డి, లక్ష్మయ్య, మొయినుద్దీన్, ఓం బ్రహ్మం, విద్యార్థి సంఘాల నాయకులు నరసింహారావు, వద్దేపల్లి మధు, సంతోష్, రాజేష్ నాగరాజు, స్టాలిన్, శివ, వెంకటేష్, శివ తదితరులు మాట్లాడారు.

## ఎస్ఎఫ్ఐ మహాసభలను విజయవంతం చేయండి

### విద్యార్థుల చేతుల మీదుగా వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ

### మంద శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి,




హనుమకొండ, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ అంజన్ రావు అన్నారు. బుధవారం రోజున కళాశాలలోని రాష్ట్రమహాసభల వాల్ పోస్టర్స్ విద్యార్థుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర మహాసభలు ఈనెల ఏప్రిల్ 25 ,26, 27 ,తేదీల్లో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర అవుతున్న కూడా విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు పెండింగ్లో ఉన్న దాదాపు 8 వేల కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్లో ఉన్నాయి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్య సంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక సతమతమవుతున్నారన్నారు. రాష్ట్రానికి ఇప్పటీ వరకు విద్యశాఖ మంత్రి లేరన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు. ఈ మహాసభల్లో తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మేధావులతో చర్చించి రాబోవు భవిష్యత్తు కార్యాచరణలను ఎజెండాలను ఎంచుకొని భవిష్యత్ విద్యార్థి ఉద్యమాలు చేసే విధంగా ముందుకు వెళ్తామన్నారు. ఈ మహాసభలకు విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బిరెడ్డి జశ్వంత్ జిల్లా సహాయ కార్యదర్శి బొచ్చు ఈశ్వర్ సందీప్ రాజ్ కుమార్ అనూష మౌనిక ప్రవళిక హర్ష సాయి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలు కల్పించడమే ద్యేయంగా మెగా జాబ్ మేళా

### శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ద్యేయంగా మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులు, జాబ్ మేళా నిర్వహించే టాస్క్ కంపెనీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి ఈ నెల 26 న నిర్వహించే మెగా జాబ్ మేళా కార్యక్రమ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో టాస్క్ కంపెనీ నిర్వహిస్తున్న జాబ్ మేళా లో ప్రముఖ కంపెనీలు పాల్గొంటు న్నట్లు తెలిపారు. 700 కంపెనీలు పాల్గొంటున్న ఈ జాబ్ మేళాలో 10 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ నెల 26వ తేదీన నిర్వహించే జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఈ జాబ్ మేళా కార్యక్రమంపై గ్రామ గ్రామాన విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈనెల 26 వ తేదీన జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే జాబ్ మేళాకు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరవుతారని తెల్పారు. క్యూ ఆర్ కోడ్ లో దరఖాస్తు ఉంటుందని విద్యార్హతలు ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. క్యూ ఆర్ కోడ్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొని వారు 26వ తేదీన నిర్బహించే జాబ్ మేళా స్టాళ్లులో నమోదు చేసుకోవాలని తెలిపారు. 10 వతరగతి నుండి డిగ్రీలు, పిజీలు ఇతర పై చదువులు చదువుకున్న నిరుద్యోగ యువత కు గొప్ప అవకాశమని అన్నారు. మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో అవగాహన కల్పించాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. మందులు, ఓ ఆర్ ఎస్ అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాబ్ మేళా కార్యక్రమపై గ్రామ స్థాయిలో అధికారులు నిరుద్యోగ యువతను గుర్తించి వారి పూర్తి బయో డేటా నివేదిక తయారు చేయాలని తెలిపారు. అట్టి జాభితా మేరకు అర్హతలు బట్టి వారికి అవకాశాలు కల్పనకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. జాబ్ మేళా రిజిస్ట్రేషన్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూ ఆర్ కోడ్ పై యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. క్యూ ఆర్ కోడ్ జాబ్ మేళాలో నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొనేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అదే రోజున నియమక ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ నిరుద్యోగ ఈ జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెడు వ్యసనాలకు బానిస కాకుండా యువత కు ఈ జాబ్ మేళా ద్వారా ఉపాధి లభిస్తుందని తెలిపారు. దూరం అని కాకుండా ఎక్కడ అవకాశం వస్తే ఆ జిల్లాకు వెళ్లాలని, నేను కలెక్టర్ ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ ఉద్యోగం చేస్తున్నామని అన్నారు. యువతి, యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ శాఖ ద్వారా కూడా పెద్ద ఎత్తున జాబ్ మేళా పై ప్రచారం కల్పిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కేటీపీఎస్ సీఈ శ్రీ ప్రకాష్, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, టాస్క్ ప్రతినిధి ప్రదీప్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు డ్రోన్లు, వైద్య సేవల పరికరాలు ఉపయోగకరం

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): మారుమూల ప్రాంతాల్లో అంగన్ వాడి సిబ్బంది సేవలకు, రైతులకు ఉపయోగపడే డ్రోన్లు, వైద్య సేవల పరికరాలు జిల్లా ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఈసీఐఎల్ కంపెనీ సిఎస్ఆర్ నిధులు నుండి 20 ఎలక్ట్రానిక్ స్కూటీలు, 12 డ్రోన్ల పంపిణీ చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్ వాడి సూపర్ వైజర్లు మారుమూల గ్రామాల్లో.సేవలు అందించడానికి, వ్యవసాయంలో డ్రోన్లు వినియోగం, వైద్య సేవలు సిటీ స్కాన్, ఇతర పరికరాలు ఈసిఐఎల్ సి ఎస్ ఆర్ నిధులు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మారుమూలు ప్రాంతాలకు అంగన్వాడి సూపర్ వైజర్లు వెళ్ళడానికి రవాణా సౌకర్యాలు లేవని ఎలక్ట్రానిక్ స్కూటీలు కుగ్రామానికి సైతం సులువుగా వెళ్ళడానికి ఉపయోగ పడతాయని తెలిపారు. ఈ రోజుల్లో వ్యవసాయ పనులకు కూలీలు కొరత ఉందని, ఈ ఆధునిక సాంకేతికత డ్రోన్లు వినియోగం రైతులకు చాలా ఉపయోగమని అన్నారు. రసాయన మందులు పిచికారీ సమయంలో ప్రజలు ప్రాణాలకు అపాయం ఏర్పడుతుందని, డ్రోన్లు వినియోగం ద్వారా ప్రాణాలకు ఎలాంటి అపాయం ఏర్పడదని, సమయం కూడా ఆదా అవుతుందని తెలిపారు. అలాగే జిల్లా ప్రధాన ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలకు సిటీ స్కాన్ ఇతర పరికరాలు ఇవ్వనున్నారని తెలిపారు. రానున్న నెల రోజుల్లో వైద్య పరికరాలు ఏర్పాటు జరుగుతుందిని తెలిపారు. ఈసిఐఎల్ సి అండ్ ఎండి అనురాగ్ కుమార్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ స్కూటీ లు, డ్రోన్లు, వైద్య పరికరాలు మొత్తం 4 కోట్ల సి ఎస్ ఆర్ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. స్కూటీలు, డ్రోన్లు వినియోగం వల్ల అంగన్వాడీ సేవలకు, రైతులకు ఉపయోగకరమని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సీపీఓ బాబు రావు, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, వ్యవసాయ అధికారి వీరు నాయక్, ఆసుపత్రి పర్యవేక్షకులు డా నవీన్ కుమార్, ఈసిఐఎల్ హెచ్ ఆర్ ఈడీ మురళీధర్, సీఎంఓ వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు



గోవిందరావుపేట, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): గాలి దుమారం, వడగళ్ల వాన వల్ల మరో కొన్నిరోజుల్లో పంట చేతికి వస్తుందని ఆశించిన అన్నదాతలకు తీరని నష్టాన్ని కలిగించిన వడగళ్ల వాన బీభత్సం బాధాకర విషయమని, అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తడిసిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయాలని, పంట నష్టాన్ని అంచనావేసి వెంటనే సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్లకు నివేదికలను పంపించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. పలు జిల్లాలో రైతులు అనేక పంటలు నష్టపోగా, ఇళ్లపైకప్పులు ఎగిరిపోయి, విద్యుత్ స్తంభాలు విరిగిపోయి, లైన్ లు తెగిపోయి పలు గ్రామాలు అంధకారంతో కొట్టుమిట్టాడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇట్టి నష్ట నివారణకై అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని పలు జిల్లాల కలెక్టర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఇట్టి విషయంలో ప్రత్యేక రిపోర్టు పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి దేవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, తాడ్వాయి మండల అధ్యక్షులు ఆలం శ్రీను, గోవిందరావుపేట మండల అధ్యక్షులు కొండి రమేష్, మండల ఇన్చార్జి వంగరి ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి యలగందుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ వర్గీకరణ డిమాండ్‌తో తుడుం దెబ్బ బహిరంగ సభ



### ఈ నెల 17న చలో ఇల్లందు

### సభను విజయవంతం చేయాలని పిలుపు

### తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణఆదివాసీ

వెంకటాపూర్, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): బుధవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోనీ నాయకపోడ్ గూడెం లో నాయకపోడ్ దెబ్బ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జ్ గాలి సమ్మయ్య నాయక పోడ్

ఆధ్వర్యంలో చలో ఇల్లందు ఆదివాసి బహిరంగ సభ కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా నాయక పోడ్ దెబ్బ పోలిట్ బ్యూరో సభ్యులు బొల్లెం సారయ్య నాయక పోడ్ తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణఆదివాసీ, హాజరై మాట్లాడుతూ పద్మ శ్రీ మంద కృష్ణమాదిగ పోరాటంతో గత సం.రం ఆగస్టు ఒకటో తారీకు రోజున గౌరవ సుప్రీంకోర్టు ఎస్సీ ఎస్టీ ఉపకులాల్లో వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఎస్టీ వర్గీకరణ పై కమిషన్ నియమించాలని షెడ్యూల్ తెగలలో విద్య ఉద్యోగ సంక్షేమ ఉపాధి, రాజకీయాల్లో ఒకే వర్గానికి సంబంధించిన వారు రాజకీయ ప్రాతినిధ్యాన్ని ఉద్యోగ అవకాశాల్ని పొందుతున్నారని 33 తెగల్లో ఉన్న అత్యంత వెనుక బడిన ఉన్న ఆదివాసి కోయ, గోండు కోలాం లకు ఉప కులాలైన, ఆదివాసి నాయకపోడ్ లు నష్టపోతున్నారని ప్రధానంగా వేరే రాష్ట్రాలలో బీసీలుగా, ఎస్సీలుగా ఓసీలుగా, ఉన్నటువంటి ఈ రాష్ట్ర ఎస్టీలుగా ఆమోదించక గుర్తించబడ్డ వలసవాదులు లక్షలాదిమంది చుట్టుపక్క రాష్ట్రాల నుంచి వచ్చి అట్టడుగునా అణగారిన వర్గం గా ఉన్నటువంటి ఆదివాసీల విద్యా, ఉద్యోగ, సంక్షేమ ఉపాధి,రాజకీయ రంగాల రిజర్వేషన్లను దోచుకుంటున్నారని దీనిని దృష్టిలో పెట్టుకొని ఎస్టీ వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో షెడ్యూల్ కులాలలోని 59 కులాలను ఉపకులాలతో ఆ కులాలలో అసమానతలు ఉన్నట్టుగానే షెడ్యూలు తెగలలో ఒకటి రెండు తెగలు మాత్రమే అన్ని రంగాలలో ముందు ఉన్నాయని మిగతా 31 తెగలకు అన్ని రంగాలలో నష్టం జరుగుతుందని నేటికీ ఆదివాసి లలో పదవ తరగతి కూడా చదవని తెగలు ఉన్నాయంటే భారతదేశాని కే అవమానకరమని ఆవేదన వ్యక్తం చేశారు దాని కనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి షెడ్యూలు తెగలలో కూడా వెంటనే కమిషన్ ఏర్పాటు చేసి షెడ్యూలు తెగలను ఏ బీసీడి లుగా వర్గీకరించి వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం మరియు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 5వ షెడ్యూల్ ను అనుసరించి ఆదిమ మూలవాసులైన ఆదివాసి తెగలకు పూర్తిగా న్యాయం చేయాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని,రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము %ూ% వర్గీకరణ కమీషన్ నియమించి ఆదివాసి తెగలకు సంపూర్ణ న్యాయం చేకూర్చాలని వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ జాతీయ నేత దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్యమాదిగ, ఆదివాసీ నాయక పోడ్ హక్కుల పోరాట సమితి నాయకపోడ్ దెబ్బ వ్యవస్థాపక పోలిట్ బ్యూరో సభ్యులు బొల్లెం సారయ్యనాయక పోడ్, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కడపాక శ్యాంమాదిగ నాయక పోడ్ దెబ్బ సీనియర్ నాయకులు మేకల మల్లయ్య,నాయకపోడ్ దెబ్బ మహిళ విభాగం కన్వీనర్ పోలెం కౌసల్య నాయకపోడ్ దెబ్బ యువసేన కన్వీనర్ గుర్రం రామ పోలేం శ్రీను, మేకల విజయ్ మాకుల సాయి ఖమ్మం సంపత్ ములుగు జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్ ఆదివాసీ, అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి కోర్ కమిటీ సభ్యులు నక్క బుచ్చన్న, దొమ్మరి రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలనాధికార్ల నియామకం కోసం దరఖాస్తుల ఆహ్వానం

### నేడు కలెక్టరేట్లో జరిగే అవగాహన సదస్సుకు హాజరు కావాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): గ్రామ పాలనాధికారులుగా పని చేయడానికి ఆసక్తి కలిగిన మాజీ గ్రామ రెవిన్యూ అధికారులు/ గ్రామ రెవిన్యూ అసిస్టెంట్ లు (వీఆర్ఓ లు/ వీఆర్ఎలు) దరఖాస్తులు చేసుకోవాలని, నేడు (గురువారం) మధ్యాహ్నం 3.00 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగే అవగాహన సదస్సుకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు ఈ నెల 16వ తేదీ లోపు గూగుల్ ఫామ్ (https://forms.gle/AL3S8r9E2Dooz9Rc7) నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. స్వయంగా సంతకం చేసిన కాపీని కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారికి సమర్పించాలని అన్నారు. పని స్వభావం, నియమ నిబంధనలతో పాటు ఇతర వివరాల కోసం https://ccla.telangana.gov.in వెబ్సైట్ ను సందర్శించవచ్చని కలెక్టర్ సూచించారు. ఆసక్తి గల మాజీ వీఆర్ఓ లు/ వీఆర్ఎలు నిర్ణీత గడువు లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు ఏర్పాట్లు

### అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి



ములుగు జిల్లా, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): ఈ నెల 20 నుండి నిర్వహించనున్న ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి. అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో ఇంటర్ పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణ పై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రశ్నపత్రాలను, కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ కేంద్రాలకు అనుమతించరాదని ఆదేశించారు.

ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలో 3 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, 712 మంది పరీక్ష రాస్తున్నారని తెలిపారు. 10వ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల కోసం 3 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, 521 మంది పరీక్షలు రాస్తున్నారని అన్నారు. వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసేవారికి అన్ని వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి పాణిని, డిఎం అండ్ హెచ్ ఓ గోపాలరావు, జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణ అధికారి అప్పని జయదేవ్, పంచాయతీరాజ్, ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ, పోస్టల్, ఇంటర్మీడియట్ విద్య, ఆర్టీసీ సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

- దళారులను నమ్మి మోసపోవద్దు.
- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి



దేవరకద్ర ప్రతినిధి,ఏప్రిల్09(తీన్మార్ న్యూస్) : రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు.వనపర్తి జిల్లా మదనాపురం మండలం వనపర్తి రోడ్డు వ్యవసాయ మార్కెట్ యార్డ్ మరియు కొత్తపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకుని గిట్టుబాటు ధర పొందాలని తెలిపారు.రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందని,పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు.సన్నరకం వరి పండించిన రైతులకు 500 రూపాయలు బొనస్ ఇస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు మరియు హమాలీలు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో జిల్లాను ముందంజలో ఉంచాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి




మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్( %ూూవీ%) సెంటర్లో జరుగుతున్న ఆరోగ్య సేవలు ముఖ్యంగా గర్భిణీ స్త్రీల నమోదు 12 వారంలో చేయాలని, గర్భిణీ స్త్రీలను మొదటి రెండు చెకప్ లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిచే, మూడు నాలుగు చెకప్ లు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ పంపించాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ అన్ని కూడా సర్వీస్ చేసి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆయుష్మాన్ ఆరోగ్యం మంది సెంటర్ లో జరిగే సేవలు అన్ని ముందంజలో ఉంచాలని, పుట్టిన దగ్గరి నుంచి ఐదు సంవత్సరాలు పిల్లలందరికీ కూడా టీకాలు అందరికీ పడేలా చూడాలని, 30 సంవత్సరాల పైబడిన వారందరికీ బీపీ, షుగర్, క్యాన్సర్ సంబంధించిన పరీక్షలు చేయించుకోనేలాగా ప్రజలలో అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరికి ఆ బా కార్డ్ అకౌంట్ క్రియేట్ చేయాలని, జిల్లాను ముందంజలో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రమీల, డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ,డాక్టర్ సారంగం, డిపిఎం నీలోహన, హెల్త్ ఎడ్యుకేటర్స్ కె వి రాజు, గీత, డిడియం సౌమిత్,రాజ్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక చేయూతకు నైపుణ్య శిక్షణ

### 53వ డివిజన్ కార్పొరేటర్ సోద కిరణ్



హనుమకొండ, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): మహిళల ఆర్థిక చేయూతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని 53వ డివిజన్ కార్పొరేటర్ సోద కిరణ్ అన్నారు. తేదీ 9 ఏప్రిల్ 2025 బుధవారం రోజున హన్మకొండలోని 53వ డివిజన్ నందు ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలోని సమ్మయ్య నగర్ కమ్యూనిటీ హాల్లో మహిళలకు ఉచిత మగ్గం శిక్షణ కార్యక్రమాన్ని సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థలి వారి సహకారంతో సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ యొక్క శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సోదా కిరణ్ మాట్లాడుతూ మహిళలు సమాజంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని కొన్నిసార్లు చదువుకున్న మహిళలకు కూడా ఉద్యోగ అవకాశాలు లేకపోవడం వలన స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకుంటున్నారని తెలిపారు మరియు మహిళలు స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవడానికి ఇటువంటి మగ్గం శిక్షణ కార్యక్రమం అనేది వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ శిక్షణ ద్వారా అనేక లాభాలు ఉన్నాయని శిక్షణ పొందిన మహిళలు భవిష్యత్తులో బోటిక్ సెంటర్ గాని టైలరింగ్ సెంటర్స్ గానీ ఏర్పాటు చేసుకొని వారి స్వయం అభివృద్ధి కొరకు, ఆర్థికంగా నిలబడడానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఈ యొక్క కార్యక్రమానికి చొరవ చూపిన ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థను వారు అభినందించారు. ఈ యొక్క కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా హాజరైన హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారి కే జయంతి హాజరై మాట్లాడుతూ సమాజంలో మహిళా సాధికారత సాధించడానికి ఆర్థిక, ఉద్యోగ రాజకీయ రంగాలతో పాటు వ్యాపార మార్గాలను కూడా మహిళలు ఎంచుకోవాలని దాని ద్వారా ఆర్థికంగా సుస్థిరత ఏర్పడుతుందని తెలిపారు. అంతేగా కాకుండా మహిళలు వారి ఆరోగ్య%శీ% మరియు పిల్లల ఆరోగ్య సంరక్షణ పైన కూడా శ్రద్ధ వహించి మహిళా స్త్రీ శిశు సంక్షేమ ద్వారా శాఖ ద్వారా అందించు సేవలను పొందాలని సూచించారు.

ఈ యొక్క కార్యక్రమంలో హన్మకొండ జిల్లా వయోవృద్ధుల ట్రిబ్యునల్ మెంబర్ డాక్టర్ కి అనిత రెడ్డి హాజరై మాట్లాడుతూ కుటుంబంలో మహిళ ఆర్థికంగా నిలదిక్కుకోవడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఒక మార్గంగా ఉంటుందని అంతేకాకుండా ఈ శిక్షణ అనంతరం వివిధ బ్యాంకుల ద్వారా గాని వివిధ సంస్థల ద్వారా గాని మహిళలు ఆర్థిక సహకారాన్ని పొంది ఒక మహిళ ఎంటర్ప్రెన్షిప్ ను ఏర్పాటు చేసుకోవడానికి తగిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం నందు ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, ఫైనాన్స్ మేనేజర్ అజయ్ కుమార్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు తీరాల యుగంధర్, నరసింహారావు తదితరులతోపాటు మహిళా నాయకులు రజిని, కోమల తదితరులతోపాటు శిక్షణ పొందడానికి హాజరైన 30 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన మహిళలకు సోద కిరణ్ మరియు జిల్లా సంక్షేమ అధికారి జయంతి చేతుల మీదుగా మగ్గం శిక్షణ సామాగ్రిని అందజేయడం జరిగింది.

## వడదెబ్బకు గురి కాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి



హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): వేసవిలో వడదెబ్బకు గురికాకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ప్రజలకు సూచించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వేసవిలో వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ వేసవిలో ఉష్ణోగ్రతల వల్ల తలెత్తే అనారోగ్య సమస్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆధ్వర్యంలో ఆరోగ్య శాఖ తరఫున జిల్లాలో 21వ తేదీన వైద్యాధికారులు, పల్లె దవాఖాన వైద్యులు, ఎంఎల్ హెచ్పీలతో జిల్లా స్థాయిలో సమావేశాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. వైద్యాధికారులు పని చేస్తున్న చోట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, వడదెబ్బకు గురికాకుండా నివారణ చర్యలు చేపట్టి తగిన చికిత్సకు సంబంధించిన విషయాలను కూడా వారికి అవగాహన కల్పించాల్సిందిగా సూచించడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ఆరోగ్య సిబ్బందితో పాటు లైన్ డిపార్ట్మెంట్స్ అయినటువంటి అంగన్వాడీ, సెర్ప్ ఐకేపీ వారితో కూడా సమావేశాన్ని నిర్వహించి, ముఖ్యంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్న ప్రదేశాలలో ఓఆర్ఎస్ పాకెట్లు అందించే విధంగా చేయడంతోపాటు షెడ్ నెట్ ద్వారా నీడ సౌకర్యాన్ని కల్పించాలని కోరినట్లు తెలిపారు. గ్రామాలలో ఆశా కార్యకర్తల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 6 గంటలకు వివిధ పనుల నిమిత్తం వెళ్లి 11:30 లోపు ఇంటికి వస్తే బాగుంటుందని సూచించారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే తల పైన తెల్లటి రుమాలు, లేకపోతే క్యాప్ లాంటివి ధరించాలని, వదులుగా ఉన్న కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. తాగునీరు అధికంగా తీసుకోవాలని కోరారు. వడదెబ్బ తగలకుండా ఆరోగ్యం పట్ల ఇటువంటి జాగ్రత్తలు పాటించాల్సిందిగా ప్రజలకి సూచించారు. ప్రతి ప్రాథమిక కేంద్రాల్లో ఇంతకు ముందు నుండి కూడా కూలర్స్ పనిచేసేలా చూస్తున్నామని, వడదెబ్బ గురైన వారు చికిత్స కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి వైద్య చికిత్స అందిచడంతో పాటు టెంపరేచర్ తగ్గేటట్లు కూలర్ ను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. వడదెబ్బ కారణంగా ఎవరైనా మరణించినట్లయితే తహసీల్దార్, ఎస్సై, డాక్టర్లతో కూడిన త్రిసభ్య కమిటీ విచారించి నివేదిక ఇస్తారని అన్నారు. ఇచ్చిన నివేదిక ను కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందన్నారు. వడదెబ్బ కు గురైన వారికి తలనొప్పి, తీవ్రమైన జ్వరం, నాలుక ఎండిపోవటం, దాహం వేయడం, మగతా లేదా నిద్ర లాంటి స్థితి, వాంతులు, పూర్తి అపస్మారక స్థితిలో ఉండడంలాంటి లక్షణాలు ఉన్నవారిని వెంటనే చల్లని ప్రాంతానికి చేర్చాలని, చల్లని నీటిలో ముంచిన క్లాత్ లతో తుడవాలని సూచించారు. సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా జిల్లాలో 3లక్షలకు పైగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వడదెబ్బ బారీన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ వరంగల్ మహా నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నగరంలో పలు కార్యక్రమాలు నిర్వహిన్నస్తుట్లు తెలిపారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ముఖ్యమైన 42 చోట్లలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. నగర పాలక సంస్థ పరిధిలో పనిచేసే కార్మికులకు వేసవి దృష్ట్యా పనివేళల్లో మార్పు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఎక్కువగా ఎండ లో కార్మికులు పనిచేయకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఏడీ జి. వి. భానుప్రసాద్, ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇక్తేదార్ అహ్మద్, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్‌ను రూ. 25.41 కోట్లు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్



వరంగల్ జిల్లా, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని, కోలన్ పల్లి గ్రామం, రాయపర్తి మండల కేంద్రం లలో, పీఏసీఎస్ వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి పాలకుర్తిఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రైతులు ధాన్యంను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, రైతులకు ఏ ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని సూచించారు. నియోజకవర్గంలో ప్రతి రైతుకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. చివరి గింజ వరకు కొంటామని అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. చల్లని తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ ఉండెలా చూసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్నీ బ్యాగులు, టార్పాలిన్ సంచులు, ప్యాడిక్లీనర్, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు అందు బాటులో పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల లో త్రి ఫేస్ కరెంట్ తప్పని సరిగా ఉండాలని తెలిపారు.

మాయిశ్చరైజ్ శాతాన్ని 17 కు తగ్గ కుండా చూసుకోవాలని, కొనుగోలు కేంద్రాల్లో సన్న రకం దొడ్డు రకం వేరు వేరుగా రెండు బ్యానర్స్ ఏర్పాటు చేసిసన్న రకం ధాన్యానికి గ్రీన్ స్టెన్సిల్,దొడ్డు రకం దాన్యం కు ఎరుపు రంగు స్టెన్సిల్ ముద్రవేసి వేరు వేరుగా ట్రాన్స్పోర్ట్ చేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమానికి డిసిఓ నీరజ, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి,డిసిఎస్ఓ కిష్టయ్య, డి ఎం సివిల్ సప్లై సంధ్యారాణి, తహసిల్దార్ శ్రీనివాస్, సంబంధిత ఎంపీడీవో సొసైటీ ఛైర్మెన్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి-పాకాల-కాట్పాడి డబ్లింగ్ పనులు

**కేంద్ర కేబినేట్ ఆమోదం: అశ్వినీ వైష్ణవ్**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** తిరుపతి–పాకాల–కాట్పాడి మధ్య 104 కిలోమీటర్ల మేర డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఎపిలో పలు రైలు మార్గాల ఆధునీకరణకు ఆమోదం లభించిందన్నారు. రూ.1,332 కోట్లతో తిరుపతి–పాకాల–కాట్పాడి డబ్లింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి వివరించారు. తిరుపతి–పాకాల–కాట్పాడి డబ్లింగ్ పనులతో పర్యాటకంగా ఎంతో అభివృద్ధి జరిగేందుకు ఆస్కారం ఉంటు–ంది. లక్షల సంఖ్యలో పర్యాటకులు వస్తారు. తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి కోట తిరుపతి–పాకాల–కాట్పాడి డబ్లింగ్ ప్రాంతంలోనే ఉన్నాయి. తిరుపతి–వెల్లూరు మార్గం వైద్య, విద్య పరంగా ఎంతో కీలకం. తిరుపతి–పాకాల–కాట్పాడి డబ్లింగ్ పనులతో 400 గ్రామాల్లోని 14 లక్షల మంది జనాభాకు లబ్ధి చేకూరుతుంది. 35 లక్షల పనిదినాలు కల్పించేందుకు అవకాశం ఉంటు–ంది. ఏడాదికి 4 మిలియన్ టన్నుల సరకు రవాణాకు అవకాశం ఉంటు–ంది' అని కేంద్ర మంత్రి వెల్లడించారు.

## సవాళ్లకు అనుగుణంగా పోలీస్ శాఖ సన్నద్ధం

**సైబర్ ఫ్రాడ్ నేరాలపై ప్రత్యేక దృష్టి: డీజీపీ జితేందర్**

**హైదరాబాద్,ఏప్రిల్9 :** వాణిజ్య రంగంలో మారుతున్న సవాళ్లకు తగిన విధంగా స్పందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ముందడుగు వేస్తోందని డీజీపీ జితేందర్ తెలిపారు. ముఖ్యంగా సైబర్ ఫ్రాడ్ నేరాలను అరికట్టేందుకు ఐజీ ర్యాంక్ అధికారిని ప్రత్యేకంగా నియమించామన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం నార్కోటిక్స్ బ్యూరో ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు. పరిశ్రమల్లో మహిళా ఉద్యోగుల రక్షణ కోసం షీ టీ–మ్‌ను ఏర్పాటు చేయడం, వారి ప్రయాణ సౌకర్యార్థం షీషటిల్ బస్సులు అందుబాటులోకి తేవడంవంటి చర్యలను వివరించారు. తెలంగాణ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో మెరుగైన పోలీస్ నిఘా , ప్రజా భద్రతపై రాష్ట్ర డీజీపీ జితేందర్‌తో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సాంకేతిక పోలీసింగ్, సైబర్ భద్రత, మహిళా ఉద్యోగుల రక్షణ, ప్రభుత్వ–ప్రైవేట్ రంగాల భద్రతా సహకారంపై చర్చ జరిగింది. వేధింపులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ఐదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖకు రూ.800 కోట్లు మంజూరు చేసినట్లు– జితేందర్ తెలిపారు. 100 డయల్ సేవలు మెరుగు పడటంతోపాటు పోలీస్ పనితీరు దేశంలోనే కాక, అంతర్జాతీయంగా ప్రశంసలందుకుంటోందని పేర్కొన్నారు. తెలంగాణలో అన్ని రంగాల అభివృద్ధి పోలీస్ భద్రతపై ఆధారపడి ఉంది. శాంతి భద్రతలను కాపాడడంలో మా బాధ్యతను నిజాయితీగా నిర్వర్తిస్తున్నాం, అని డీజీపీ జితేందర్ తెలిపారు.

## ఒంటిమిట్టలో కళ్యాణోత్సవానికి ఏర్పాట్లు

**70వేల లడ్డూలను సిద్ధం చేసిన టిటిడి**

**తిరుమల, ఏప్రిల్ 9:** కడప జిల్లా ఒంటిమిట్టలో శ్రీకోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 11న సాయంత్రం 6.30 గంటల నుంచి 8.30 గంటల వరకు అత్యంత వైభవంగా శ్రీసీతారాముల కల్యాణాన్ని నిర్వహించనున్నారు. సిఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. టిటిడి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. రామచంద్రుడి కల్యాణానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. భక్తుల కోసం తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేసింది. ఇందుకోసం తిరుమలలోని శ్రీవారి సేవాసదన్–2లో బుధవారం శ్రీవారి సేవకుల సాయంతో తిరుమల లడ్డూలను ప్యాకింగ్ చేయించింది. డిప్యూటీ ఈవో శివప్రసాద్, ఏఈవో బాల రాజు ఆధ్వర్యంలో దాదాపు 300 మంది శ్రీవారి సేవకులు 70 వేల లడ్డూలను ప్యాకింగ్ చేశారు. వీటిని ఒంటిమిట్ట తరలిస్తున్నారు. ఇకపోతే ఒంటిమిట్టలో కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. ప్రధానంగా మంచినీరు తదితర ఏర్పాట్లు చేశారు.

---

**అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునరాభివృద్ధి**

**రైలు వినియోగదారులకు సౌకర్యం మరియు సౌలభ్యం**

**శర వేగంగా కొనసాగుతున్న పనులు**






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): భారతీయ రైల్వేలో ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దృక్పథంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా గొప్ప పరివర్తన దిశగా పురోగమిస్తుంది. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ (ఏ.బి.ఎస్.ఎస్.) కింద, తెలంగాణ వ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్‌లను రూ. 2,737 కోట్ల అంచనా వ్యయంతో, ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించడానికి మరియు వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి పునరాభివృద్ధిచేయబడుతున్నాయి. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఆగస్టు 2023 మరియు ఫిబ్రవరి, 2024లో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేయడంతో ఈ పథకానికి మరింత ప్రోత్సాహం లభించింది. ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున చేపట్టిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిని చేయడం లక్ష్యంగా పెట్టుకుని అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ విధానాన్ని రూపొందించింది. ఈ ఆలోచన ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరియు రైల్వే స్టేషన్‌ల ప్రోత్సాహాన్ని పెంచే మాస్టర్ ప్లాన్ ప్రకారం వివిధ కీలక అంశాల అమలుపై ఆధారపడింది.

**భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ గురించి సంక్షిప్త సమాచారం**

భారతదేశం వ్యాప్తంగా రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేసే లక్ష్యంతో అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏ.బి.ఎస్.ఎస్.) కింద పునరాభివృద్ధి చేయబడుతున్న తెలంగాణ రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లలో భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ ఒకటి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఈ రైల్వే స్టేషన్, భారతీయ రైల్వేల ప్రారంభ రోజుల నాటి గొప్ప చరిత్రను కలిగి ఉంది. ప్రారంభంలో, ఈ స్టేషన్ సమీపంలోని గనుల నుండి నిజాం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు బొగ్గును రవాణా చేయడానికి నిర్మించబడింది. కాలక్రమేణా, ఇది హైదరాబాద్, విజయవాడ, వరంగల్ మరియు ఇతర ప్రధాన నగరాలను కలుపుతూ కీలకమైన రవాణా కేంద్రంగా అభివృద్ధి చెందింది. ఈ స్టేషన్ ప్రముఖంగా భద్రాచలంలోని ప్రసిద్ధ శ్రీ రామచంద్ర స్వామి ఆలయానికి ప్రవేశ ద్వారంగా ఉంటూ ప్రతి సంవత్సరం లక్షలాది మంది యాత్రికులను మరియు పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఈ స్టేషన్ భద్రాచలం ఆలయ పట్టణానికి సమీపంలో ఉండటం వలన భక్తులు మరియు ప్రయాణికులకు ఇది ఎంతో అనువుగా ఉంది. ఇటీవలి సంవత్సరాలలో, ఈ స్టేషన్ గణనీయంగా అభివృద్ధి చెందింది. ఈ అభివృద్ధిలో భాగంగా విద్యుదీకరణ మరియు భద్రాచలం రోడ్ – సత్తుపల్లి మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మాణం ఉన్నాయి. ఈ కొత్త రైల్వే లైన్ ను దక్షిణ మధ్య రైల్వే మరియు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. తద్వారా బొగ్గు రవాణాను సులభతరం చేయడం మరియు ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం సుమారు రూ.25.41 కోట్ల అంచనా వ్యయంతో వెయిటింగ్ రూములు, ఎస్కలేటర్, లిఫ్ట్ మరియు మెరుగైన ప్రయాణీకుల సౌకర్యాలతో సహా ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలతో మరింత పునరాభివృద్ధి చేయబడుతూ ఒక ముఖ్యమైన రైల్వే స్టేషన్‌గా నిలువనుంది.

- నాన్–సబర్బన్ గ్రేడ్–4 (ఎన్.ఎస్.జి–4)గా వర్గీకరించబడిన భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోకి వస్తుంది.
- డోర్నకల్–మణుగూరు సెక్షన్‌లో నున్న ఈ స్టేషన్ రూ 7.61 కోట్ల వార్షిక ఆదాయంతో సగటున రోజుకు 8020 మంది ప్రయాణీకుల రాకపోకలతో ప్రయాణీకులకు సేవలను అందిస్తుంది.
- భద్రాచలం రోడ్ స్టేషన్‌లో 3 జతల రైళ్లు బయలుదేరుతాయి/ముగిస్తాయి మరియు 2 రైళ్లు ఆగుతాయి.

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ప్రణాళిక చేయబడిన పనులు

- స్టేషన్ భవనం ముఖద్వారం అభివృద్ధి.
- ఆకర్షణీయమైన ప్రవేశ ద్వారం ఏర్పాటు.
- ప్రయాణీకుల సౌకర్యార్థం 12 మీటర్ల వెడల్పు గల పాదాచారుల వంతెన (ఫుట్ ఓవర్ బ్రిడ్జి) నిర్మాణంతో పాటు 01 లిఫ్టు 01 ఎస్కలేటర్ ఏర్పాటు.
- ప్లాట్‌ఫామ్ ఉపరితల మెరుగుదలలు.
- ప్లాట్‌ఫారమ్‌పై అదనపు కప్పు ఏర్పాటు.
- ఇప్పటికే ఉన్న టాయిలెట్లకు మెరుగుదలలు, దివ్యాంగుల సౌకర్యాలతో సహా కొత్త టాయిలెట్ బ్లాకుల నిర్మాణం.
- వెయిటింగ్ హాల్ అభివృద్ధి.
- స్టేషన్ వినియోగదారులకు ఆహ్లాదకరమైన ప్రాకృతిక అనుభవాన్ని అందించడానికి స్టేషను ఆవరణలో పచ్చదనాన్ని పెంచడం, ట్రాఫిక్ సజావుగా సాగడానికి స్టేషన్ ప్రాంగణం మెరుగుదల.
- స్టేషన్ ప్రాంతాలలో కళలు మరియు సంస్కృతి చిత్రీకరణ.
- ప్రయాణీకులకు అనుకూలమైన సంకేతాలు, రైలు సూచిక బోర్డులు, కోచ్ సూచిక బోర్డులు మొదలైనవి.
- ఇప్పటివరకు మొత్తం 45 శాతం పైగా పనులు పూర్తయ్యాయి.

అన్ని పనులు ఏకకాలంలో పురోగతిలో ఉన్నాయి మరియు రాబోయే కొన్ని నెలలలో పనులు పూర్తి చేయడంపై దృష్టి సారించారు.

## విద్యుత్ ప్రమాదాలకు చెక్ పెట్టేందుకే ఎల్.సి. యాప్



**స్పష్టం చేసిన విద్యుత్ శాఖ ఎస్.ఈ. వేణుమాధవ్**

జనగామ జిల్లా, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ప్రమాదాలకు చెక్ పెట్టాలని ఎల్.సి.(లైన్ క్లియర్) యాప్ ప్రవేశపెట్టిందని విద్యుత్ శాఖ ఎస్.ఈ.వేణు మాధవ్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. ఆధ్వర్యంలో విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలపై శాఖ అధికారులు, సిబ్బంది తో అవగాహన సమావేశం నిర్వహించారు. విద్యుత్ ప్రమాదలపై రూపొందించిన యాప్ ను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సిబ్బందికి అవగాహన పరిచారు. అనంతరం సిబ్బంది తో

యాప్ వినియోగించే తీరు అవగాహన పరచడం కాకుండా, సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఎస్.ఈ. మాట్లాడుతూ జిల్లాలో 78 సబ్ స్టేషన్ లు ఉన్నాయన్నారు.ఎల్.సి. యాప్ ద్వారా ప్రతి ఒక్కరూ పూర్తిగా అవగాహన పొందాలన్నారు. ఎల్.సి. తీసుకునేటప్పుడు యాప్ పూర్తి స్థాయిలో నింపుతూ, ఫోటోలను అప్ లోడ్ చేయాలన్నారు. సిబ్బంది పేర్లు నమోదు చేయాలన్నారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. అప్పుడే ప్రమాదాలు తగ్గుతాయని, అందుకే విద్యుత్ శాఖ అధికారులను, సిబ్బందిని అప్రమత్తంగా ఉంచేందుకు, ప్రమాదాలను నివారించేందుకు ఎల్.సి.యాప్ రూపొందించడం జరిగిందన్నారు. అధికారులు, సిబ్బంది మాత్రమే బాధ్యత తో విద్యుత్ పనులు చేయాలన్నారు. శాఖలో సమిష్టి కృషి తో ఇప్పటికే ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయని, సిబ్బంది పనితీరుకు నిదర్శనమన్నారు. ప్రమాదాలు వాటిల్లకుండా ముందస్తు చర్యలలో భాగమే ఈ యాప్ అన్నారు. అలాగే సిబ్బంది పనితీరు మరింతగా పెంచి పారదర్శకత పెంచుతూ సమర్థవంతంగా జవాబుదారితనంతో పనితీరు రాబట్టేందుకు, ప్రమాదాలకు సమూలంగా చెక్ పెట్టేందుకు ఈ యాప్ సిబ్బందికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి.ఈ.లు రాంబాబు, లక్ష్మీనారాయణ రెడ్డి విజయ్ కుమార్ ఎం ఆర్.టి, టెక్నికల్ డి ఈ గణేష్, ఏ.డి.ఈ.లు, ఏ.ఈ.లు, లైన్ మెన్స్, శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్

నల్గొండ జిల్లా, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్ లో ఈ రోజు పల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మరియు నల్గొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ పట్టణ ప్రజల కు మెరుగైన వైద్య సేవలు అందించాడానికి యాజమాన్యం అత్యాధునిక వైద్య సేవలు అందించాలని, పేద ప్రజలకు అందుబాటులో వైద్యం ఉండాలని యాజమాన్యం నీ కోరారు. ఈ సందర్భంగా పల్స్ హాస్పిటల్ యాజమాన్యంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి సి ఎం ఎస్ చైర్మన్ బోళ్ళ వెంకట్ రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జూలకంటి శ్రీనివాస్, అంగోతు ప్రదీప్ నాయక్, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ దేశిడి రాజు,డైరెక్టర్లు వజ్జ సతీష్, పానుగంటి సాయి కృష్ణ, డాక్టర్లు వైద్య సిబ్బంది, పుర ప్రముకులు పాల్గొన్నారు.



## నేషనల్ హైవే భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): పరకాల నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాల మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 163జి భూ సేకరణ ప్రక్రియను నెలాఖరులోగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరకాల నియోజకవర్గం పరిధిలో నేషనల్ హైవే కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై ఆర్డీవో డాక్టర్ నారాయణ, తహసిల్దార్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పరిధిలో భూసేకరణ ప్రక్రియ, రైతుల భూములకు పరిహారం చెల్లింపు, తదితర వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం అదనంగా కావాల్సిన 12.38 ఎకరాల భూ సేకరణ ప్రక్రియ, గౌరవెల్లి ప్రాజెక్టు పరిధిలోకి వచ్చే భీమదేవరపల్లి, వేలేరు మండలాలకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియను గురించి హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూ సేకరణకు కావలసిన బడ్జెట్ అంచనా ప్రతిపాదనలను తయారు చేయాలన్నారు. అదేవిధంగా ఎల్కతుర్తి జంక్షన్ నుండి ముల్కనూర్ వైపు నిర్మిస్తున్న జాతీయ రహదారి పనుల పురోగతి గురించి జాతీయ



రహదారుల శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వీటన్నింటిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో పరకాల డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, జాతీయ రహదారుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ట్రంప్ నిర్ణయాలతో మార్కెట్లపై ప్రభావం

**ట్రంప్ సుంకాలపై చైనా ఎదురుదాడి**

**ప్రతీకార సుంకాలతో బదులు తీర్చుకున్న డ్రాగన్**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** అగ్రరాజ్యం అమెరికా, డ్రాగన్ దేశం చైనా మధ్య టారిఫ్ వార్ మరింత ముదిరింది. ఈ వ్యవహారం ఆసియా మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీంతో మార్కెట్లు ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. ట్రంప్ సుంకాల నిర్ణయంతో లక్షల కోట్లు మదుపురుల పెట్టబడి ఆవిరవుతోంది. దేశంలో వ్యతిరేకత వస్తున్నా..అనేక దేశాలు హెచ్చరిస్తున్నా ట్రంప్ మూర్ఖంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ట్రంప్ బెరింపులను చైనా కూడా పట్టించుకోవడం లేదు. అమెరికా ఇటీవల ప్రతీకార సుంకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సుంకాలపై చైనా గట్టిగానే బదులిచ్చింది. డ్రాగన్ దేశం సైతం ప్రతీకార సుంకాలను ప్రకటించింది. అయితే, సుంకాలను వెనక్కి తీసుకోవాలని.. లేకపోతే మరింత సుంకాలను ప్రకటించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. చైనా వెనక్కి తగ్గకపోవడంతో ట్రంప్ అన్నంత పని చేశారు. చైనా వస్తువులపై భారీగా సుంకాలను ప్రకటించారు. తాజా సుంకాలతో 104శాతానికి సుంకాలు చేరాయి. కొత్తగా ప్రకటించిన సుంకాలు వెంటనే అమలులోకి వస్తాయని వైట్‌హౌస్ వెల్లడించింది. ఏప్రిల్ 2న అమెరికా చైనాపై 34శాతం సుంకాలను విధించింది. దీనికి స్పందనగా డ్రాగన్ దేశం సైతం అగ్రరాజ్యంపై 34శాతం సుంకాలు విధించింది. చైనా కొత్తగా ప్రకటించిన 34శాతం సుంకాలను ఉపసంహరించుకోకపోతే 50శాతం అదనంగా సుంకాలను ప్రకటిస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఏప్రిల్ 9 నుంచి అమలులోకి వస్తాయని.. దాంతో పాటు చైనాతో అన్ని చర్చలు సైతం రద్దు చేస్తామని స్పష్టంచేశారు. దీనికి అమెరికా ప్రతీకార సుంకాలు ఏకపక్షమని.. రెచ్చగొట్టడమేనంటూ చైనా స్పందించింది. తాము సైతం ప్రతీకార సుంకాలను ప్రకటించామని.. భవిష్యత్‌లోనూ మరిన్ని సుంకాలు పెంచుతామని ఘాటు–గా బదులిచ్చింది. సార్వభౌమాధికారం, భద్రతా, అభివృద్ధి తదితర ప్రయోజనాలు కాపాడు కునేందుకు ప్రతీకార చర్యలు తీసుకుంటామని చైనా వాణిజ్యమంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా.. ఏప్రిల్ 2న ట్రంప్ భారత్‌పై 26శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. వియత్నాంపై 46 శాతం, చైనాపై 34 శాతం, తైవాన్‌పై 32 శాతం, దక్షిణ కొరియాపై 25 శాతం, జపాన్‌పై 24 శాతం, యూరోపియన్ యూనియన్‌పై 20 శాతం సుంకాన్ని ప్రకటించారు. ఆయా దేశాలు అమెరికాపై చాలా ఎక్కువ సుంకాలను విధిస్తున్నాయని, వాటిపై ప్రతీకార సుంకాలను విధిస్తున్నామని ట్రంప్ వ్యాఖ్యానించారు. యూఎస్–చైనా టారిఫ్ వార్ మరింత ముదిరే అవకాశం ఉన్నది. అమెరికా విధించిన కొత్తగా ప్రకటించిన సుంకాలపై చైనా సైతం ఎంత మేర సుంకాలు విధిస్తుందో చూడాల్సిందే. టారిఫ్ వార్ మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ టారిఫ్ వార్ కారణంగా ఇతర దేశాలపై సైతం భారీ ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలిన విషయం తెలిసిందే. తాజాగా సుంకాల ప్రకటనతో మార్కెట్లు ఎలా గట్టెటెక్కుతాయో వేచి చూడాల్సిందే.

# మార్కెట్లోకి పోకో సీ71 స్మార్ట్‌ఫోన్




స్మార్ట్‌ఫోన్స్ తయారీ సంస్థ పోకో ఇండియా మార్కెట్లోకి సరికొత్త పోకో సీ71 స్మార్ట్‌ఫోన్‌ను తీసుకువచ్చింది. ఈ ఫోన్ ప్రారంభ ధర రూ.6.499. 6.88 హెచ్‌డీ ప్లస్ డిస్‌ప్లే, ట్రిపుల్ ఐ ప్రొటెక్షన్, ఆక్టా–కోర్ ప్రాసెసర్, 32 ఎంపీ డ్యూయల్ రియర్ కెమెరా, 8 ఎంపీ ఫ్రంట్ కెమెరా, 5,200 ఎంఏహెచ్ బ్యాటరీ ఈ ఫోన్ ప్రత్యేకతలు. 4జీబీ రామ్ ప్లస్ 64 జీబీ స్టోరేజీతో కూడిన ఫోన్ ధర రూ.6,499గా ఉండగా 6జీబీ రామ్ ప్లస్ 128 జీబీ స్టోరేజీతో కూడిన సీ71 ధర 7,499గా ఉంది.

# మళ్లీ నష్టాల్లోకి సూచీలు



ముంబై: ఈక్విటీ మార్కెట్లు బుధవారం మళ్లీ తిరోగమనం బాట పట్టాయి. ఆర్‌బీఐ వరుసగా రెండో సారి రెపో రేటు తగ్గించిందన్న ఆనందం స్టాక్‌మార్కెట్‌ను ఏ మాత్రం ఉత్తేజితం చేయలేకపోయింది. అంతకన్నా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల పోటు భయాలే ఇన్వెస్టర్ల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి. ఫలితంగా ఒక రోజు విరామం అనంతరం ఈక్విటీ మార్కెట్లు తిరిగి బుధవారం నష్టాల్లోకి జారుకున్నాయి. ప్రపంచ మార్కెట్ల నుంచి అందిన ప్రతికూల సంకేతాలు ఇందుకు ఆజ్యం పోశాయి. ఈ ప్రభావంతో ఇంట్రాడేలో 554 పాయిం ట్లు నష్టపోయిన సెన్సెక్స్ చివరికి నష్టాన్ని 379.93 పాయింట్లకు పరిమితం చేసుకుని 73,847.15 వద్ద ముగిసింది. నిఫ్టీ 136.70 పాయింట్ల నష్టంతో 22,399.15 వద్ద ముగిసింది.

మార్కెట్లకు నేడు సెలవు: మహావీర్ జయంతి సందర్భంగా గురువారం మార్కెట్లకు సెలవు. స్టాక్‌మార్కెట్‌తో పాటు ఫారెక్స్, బులియన్ మార్కెట్లన్నీ మూసి ఉంటాయి. శుక్రవారం తిరిగి ట్రేడింగ్ ఉంటుంది.

# పసిడి రుణాలపై నియంత్రణ

## ముసాయిదా మార్గదర్శకాలు జారీ చేసిన ఆర్‌బీఐ



పసిడి రుణాలు గణనీయంగా పెరిగిపోతుండటంతో వీటిపై ఆర్‌బీఐ ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఈ రుణాల మంజూరుకు సంబంధించి ముసాయిదా నిబంధనలు జారీ చేసింది. ఈ నిబంధనలతో ఈ రుణాల మంజూరు ప్రక్రియ మరింత పారదర్శకంగా మారి రుణాలు తీసుకునే వారితో పాటు రుణాలు ఇచ్చే సంస్థలకూ మేలు జరుగుతుందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. పసిడి రుణాలకు సంబంధించి ఏయే మార్పులు చోటు చేసుకోనున్నాయంటే..

చెల్లించే స్థోమతే కీలకం: బ్యాంకులు ఇక దరఖాస్తు చేసిన వెంటనే గతంలోలా ఎడాపెడా పసిడి రుణాలు ఇవ్వవు. దరఖాస్తుదారుడి ఆదాయం, తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించే స్థోమత ఉందా? లేదా? అని మదింపు చేసిన తర్వాతే ఇక ఈ రుణాలు మంజూరవుతాయి.

పునరుద్ధరణ, టాప్ అప్స్: బంగారం రుణాల రెన్యువల్, టాప్ అప్ నిబంధనలూ మారనున్నాయి. ఇప్పటికే ఉన్న గోల్డ్ లోన్ ప్రామాణిక తరగతిలో ఉండి.. నిర్ణీత పరిమితికి లోబడి ఉంటేనే రెన్యూవల్స్, టాప్ అప్‌లను అనుమతిస్తారు.

వెలకట్టడంలో పారదర్శకత: రుణం కోసం తాకట్టు పెట్టుకునే నగల స్వచ్ఛత, విలువను లెక్కించే విధానాలు మరింత పారదర్శకంగా, నిలకడగా ఉండాలని స్పష్టం చేసింది.

కలగలుపు విధానానికి చెక్: ప్రస్తుతం ఒక వ్యక్తి ఒకేసారి వ్యక్తిగత, వ్యాపార అవసరాలు రెంటికీ కలిపి ఒకే పసిడి రుణం తీసుకోవచ్చు. ఇకపై ఇది సాధ్యం కాదు.

పర్యవేక్షణ: ఇక ఏ అవసరం కోసం గోల్డ్ లోన్ తీసుకున్నామో, ఆ రుణాన్ని ఆ అవసరం కోసం మాత్రమే ఉపయోగించాలి. వేరే అవసరాలకు ఉపయోగించకూడదు. ఈ రుణ వినియోగం నిర్దేశించిన అవసరానికే వినియోగిస్తున్నారా? లేదా? అనే విషయాన్ని బ్యాంకులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ఆ విషయాన్ని రికార్డుల్లో నమోదు చేస్తాయి.

పరిమితులు

వ్యక్తిగత వినియోగ అవసరం కోసం బంగారం రుణం తీసుకుంటే దాన్ని 12 నెలల్లోగా చెల్లించాలి.

ఒక్కో వ్యక్తికి సహకార బ్యాంకులు, ఆర్‌ఆర్‌బీలు మంజూరు చేసే పసిడి రుణాలు రూ.5 లక్షలు మించకూడదు.

ఒక వ్యక్తికి ఒక కిలో ఆభరణాల వరకు మాత్రమే పసిడి రుణాలకు అనుమతిస్తారు.

పసిడి నాణేలపై రుణాలు తీసుకోవాలంటే 50 గ్రాముల వరకే అనుమతిస్తారు. ఆ నాణేలు కూడా 22 క్యారట్స్ లేదా అంతకు మించిన స్వచ్ఛత ఉండి ప్రత్యేకంగా ముద్రించినవై, బ్యాంకులు అమ్మినవై ఉండాలి.

బంగారు, వెండి నగలు, నాణేలపై మాత్రమే ఇక పసిడి రుణాలు లభిస్తాయి. నేరుగా బంగారం లేదా వెండిని కుదువ పెట్టి బ్యాంకుల నుంచి రుణాలు తీసుకునేందుకు అవకాశం ఉండదు.

గోల్డ్ ఈటీఎఫలపైనా పసిడి రుణాలు లభించవు.

పసిడి రుణాల కోసం వివాదాల్లో ఉన్న ఆభరణాలు, ఇప్పటికే తనఖాలో ఉన్న ఆభరణాలను తిరిగి తనఖా పెట్టేందుకు అనుమతించరు.

# కడియం శ్రీహరి రాజకీయ కృతఘ్నుడు

**కెసిఆర్ భిక్షతోనే ఎదిగిన కడియం**

**ఎదురుదాడికి దిగిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య**




**జనగామ,ఏప్రిల్ 9 :** స్టేషన్ ఘన్‌పూర్ రాజకీయం మరింత రసవత్తరంగా మారింది. బుధవారం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తీవ్ర విమర్శలు గుప్పించారు. రాజకీయ వేదికపై ఈ స్థాయి వ్యక్తిగత వ్యాఖ్యలు కావడం హాట్ టాపిక్‌గా మారింది. తాటికొండ రాజయ్య చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. ఆయన మాట్లాడుతూ, చనిపోయిన పాము కొస తోకకు ప్రాణం ఉన్నట్టు కడియం రాజకీయం ఉండేది అంటూ ఘాటుగా స్పందించారు. కడియం శ్రీహరికి రాజకీయ జన్మ ఇవ్వడంలో ముందుగా కేసీఆర్ పాత్ర ఉందని, రెండోసారి పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతోనే ఆయనకు ఎమ్మెల్యే టికెట్ లభించిందని రాజయ్య పేర్కొన్నారు. అలాగే, స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధిలో పల్లా రాజేశ్వర్ రెడ్డి పాత్రను ప్రస్తావిస్తూ, వేడినీళ్లకు చన్నీళ్ల లాగా రాజేశ్వర్ రెడ్డి వ్యవహరించారు. అభివృద్ధి విషయాల్లో ఆయన పాత్ర గణనీయమైందని అన్నారు. కేసీఆర్ మాటల్లో ఎప్పుడూ కడియం పేరు రాలేదని, అయినప్పటికీ ఆయన తన స్థాయిని మరిచి ప్రెస్ మీట్‌లో సంబంధం లేని విషయాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇక కడియం శ్రీహరి పాలన గురించి మాట్లాడుతూ, ఇప్పుడిది ప్రజాస్వామ్యం కాదు, అక్రమ అరెస్టులతో ఒక వర్గానికి అనుకూలంగా పాలన సాగుతోంది. ప్రజల స్వేచ్ఛలు హరించబడుతున్నాయని ఆరోపించారు. అంతేకాకుండా... రాజకీయ జన్మనిచ్చిన స్టేషన్ ఘన్‌పూర్ ప్రజలకు జీవితాంతం గులామ్‌గిరి చేయాల్సిన బాధ్యత నీ మీద ఉంది అంటూ రాజయ్య హెచ్చరించారు. ఆయన కడియంపై ఆస్తుల విషయమై కూడా ఆరోపణలు చేశారు. దేవనూరు పరిసర ప్రాంతాల్లో బినామీ పేర్లతో భూములు ఉన్నాయా? కుటుంబంతో కలిసి పాలేరు ప్రాంతంలో వ్యవసాయం చేస్తున్నావా?‘ అంటూ ప్రశ్నలు సంధించారు. మొత్తం 23 మంది రైతులకు చెందిన 43 ఎకరాల 38 గుంటల భూమిని బినామీ పేర్లతో స్వాధీనం చేసుకున్నారని పేర్కొంటూ, ఇది వాస్తవం కాదా? అంటూ రాజయ్య నిలదీశారు. నీవు పతనమవుతున్న వ్యక్తివి అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

# కోలుకుంటున్న మార్క్ శంకర్

**మరో మూడు రోజులు ఆస్పత్రిలోనే చికిత్స**

**కొడుకు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో పవన్ సంప్రదింపులు**

**మార్క్ ఫోటోను విడుదల చేసిన కుటుంబ సభ్యులు**



**అమరావతి, ఏప్రిల్ 9:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. సింగపూర్‌లోని స్కూల్లో చోటు–చేసుకున్న అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడ్డ సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో చిన్నారి మార్క్ కాళ్లు, చేతులకు గాయాలు కాగా, ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. ప్రస్తుతం అతడు సింగపూర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ అప్పటికప్పుడు సింగపూర్‌కి బయలుదేరి వెళ్లగా.. పవన్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ కూడా మార్క్‌ని చూడడానికి వెళ్లారు. అయితే తాజాగా మార్క్ శంకర్ ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు ఫొటోను కుటుంబసభ్యులు విడుదల చేశారు. ఈ ఫొటోలో మార్క్ విజయానికి సంకేతం చూపిస్తున్నట్లుగా పోజ్ ఇచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు మార్క్ పూర్తిగా కోలుకోవడానికి మూడు రోజులు పట్టనున్నట్లు సమాచారం. గత రాత్రి హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు పవన్ కళ్యాణ్ సహా చిరంజీవి దంపతులు వెళ్లారు. పవన్ కళ్యాణ్ నేరుగా ఆసుపత్రికి చేరుకొని మార్క్‌ను కలిశారు. చేతులు, కాళ్లకు కాలిన గాయాలు కావడంతో పాటు, ఊపిరితిత్తులకు పొగ చేరడంతో అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ వైద్యులు, అధికారులతో పవన్ కళ్యాణ్ ఇప్పటికే మాట్లాడారు. మార్క్ కోలుకుంటున్నాడని, ఊపిరితిత్తుల దగ్గర పొగ చేరడంతో ఆ కారణంగా తలెత్తే ఆరోగ్యపరమైన ఇబ్బందుల గురించి పరీక్షలు చేస్తున్నామని వారు పవన్ దృష్టికి తీసుకొచ్చారు. మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలోనే మార్క్‌కు పరీక్షలు చేయాల్సి ఉంటుందని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. అయితే, తాజాగా మార్క్ శంకర్‌కు సంబంధించిన ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ ఫోటోలో మార్క్ కాళ్లకు గానీ, చేతులకు గానీ ఇబ్బంది పెట్టే అంత గాయాలు అయితే కనిపించడం లేదు. మోచేతి దగ్గర ఒక కట్టుతో పాటు, ముఖానికి ఆక్సిజన్ సిలిండర్‌తో మార్క్ కనిపిస్తున్నాడు. రెండు చేతులతో థమ్సప్ చూపిస్తూ, తాను బాగానే ఉన్నానని చెప్పే ప్రయత్నం చేస్తున్నట్టు కనిపిస్తోంది.

**ధైర్యంగా ఉండు...లిటిల్ వారియర్**

**జూనియర్ ఎన్టీఆర్ పోస్ట్**

పవన్ కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ సింగపూర్‌లోని స్కూల్లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో గాయపడి కోలుకుంటున్నాడు. ఈ ప్రమాదంలో చిన్నారి మార్క్ కాళ్లు, చేతులకు గాయాలు కాగా, ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. ప్రస్తుతం అతడు సింగపూర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే ఈ ఘటనపై ఇప్పటికే పలువురు రాజకీయ నేతలతో పాటు– పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలుపుతున్నారు. జూనియర్ ఎన్టీఆర్ ఈ ఘటనపై స్పందిస్తూ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్ కుమారుడు గాయపడిన విషయం తెలిసి తాను ఎంతో బాధపడినట్లు తెలిపారు. చిన్నారి మార్క్ శంకర్ త్వరగా ఆరోగ్యం పొందాలని ఎక్స్ వేదిక ద్వారా తారక్ కోరుకున్నారు. 'ధైర్యంగా ఉండు లిటిల్ వారియర్' అంటూ ఒక పోస్ట్‌ను షేర్ చేశారు.


# రిటైర్మెంట్ పై ఆటగాళ్లే నిర్ణయం తీసుకోవాలి

## ఇంగ్లాండ్ మాజీ ప్లేయర్ మొయిన్ అలీ



ఆటగాళ్ల వయసు, రిటైర్మెంట్ పై ఇంగ్లాండ్ మాజీ ప్లేయర్ మొయిన్ అలీ కీలక వ్యాఖ్యలు చేశాడు. తాజాగా ఒక మీడియాతో మాట్లాడుతూ.. పెద్ద ఫాలోయింగ్, ఫ్యాన్ బేస్ ఉందని, పరుగులు చేయకున్నా జట్టులో కొనసాగడం కరెక్టు కాదని వ్యాఖ్యానించాడు. ఇటీవల కొంతమంది ప్లేయర్లు వయసు మీరినా రిటైర్మెంట్ ప్రకటించడానికి ఇష్టపడటం లేదు. ముఖ్యంగా టెస్టుల్లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా వరుసగా విఫలం అవుతున్నప్పటికీ, రిటైర్మెంట్ ప్రకటించడం లేదు. జట్టుకు భారంగా మారుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే ఐపీఎల్లో 43 ఏళ్ల వయసులో కూడా రిటైర్మెంట్ ప్రకటించకుండా ఆడుతున్న మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తొమ్మిదో నెంబర్లో బ్యాటింగ్ కు దిగి ఇటీవల తీవ్రంగా విమర్శల పాలయ్యాడు. అలాగే గెలవడం కోసం కాకుండా, చివర్లో కొన్ని బౌండరీలు బాదీ, జట్టులో చోటు కోసం ప్రయత్నిస్తున్నాడనే చర్చ జరుగుతోంది. అలాగే రోహిత్ శర్మ వరుసగా విఫలం అవుతుండటపై కూడా విమర్శలు వస్తున్నాయి. ముంబై ఇండియన్స్ కు సరైన ఆరంభాలు రాకపోవడానికి కారణం రోహితేనని పలువురు ఆరోపిస్తున్నారు. అయింతే ఐపీఎల్ లాంటి టోర్నీల్లో రిటైర్మెంట్ ప్రకటన ఆటగాళ్ల వ్యక్తిగత ఇష్టమని, ఫ్రాంచైజీకి ఇబ్బంది లేనంతకాలం వాళ్లు కొనసాగవచ్చునని పేర్కొన్నాడు. ఫ్రాంచైజీ క్రికెట్ అనేది ప్రైవేట్ ఆటని, అందులో ఆటగాళ్ల వ్యక్తిగత ఇష్టయిష్టాలే కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నాడు. అయితే అంతర్జాతీయ క్రికెట్ విషయానికి వస్తే మాత్రం ఈ తేడా వేరుగా ఉంటుందని తెలిపాడు. దేశం ముఖ్యమని, తాను అందుకే జాతీయ జట్టుకు రిటైర్మెంట్ ప్రకటించి, ఐపీఎల్ లాంటి లీగ్ ల్లో ఆడుతున్నాని పేర్కొన్నాడు. జాతీయ జట్టులో కొనసాగడంపై ఆటగాళ్లే నిర్ణయం తీసుకోవాలని మొయిన్ అలీ సూచించాడు. ఆటకు తగినట్లుగా తమ శరీరం సహకరించనప్పుడు వైదొలగడం మేలని వ్యాఖ్యానించాడు. ఎందుకంటే వ్యక్తిగత విషయాల కంటే దేశమే ప్రధానమని, తమ కంటె మెరుగ్గా ఆడుతున్న ఆటగాళ్ల కోసం వైదొలగాలని సూచించాడు. ఇలాంటి నిర్ణయం తీసుకుంటున్నప్పుడు, ఫ్యాన్ బేస్ లాంటి విషయాల కంటే ఆటతీరునే ప్రమాణికంగా తీసుకోవాలని పేర్కొన్నాడు. దేశం కోసం ఆలోచించేటప్పుడు స్వార్థ పూరితంగా కాకుండా వాస్తవిక ధోరణితో, సానుకూల దృక్పథంతో ఆలోచించాలని పేర్కొన్నాడు. ప్రస్తుతం మొయిన్ అలీ కోల్ కతా నైట్ రైడర్స్ జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. అటు స్పిన్నర్ గాను, ఇటు లెఫ్టాండర్ బ్యాటర్ గాను తను బరిలోకి దిగగలడు. ఐపీఎల్లో చెన్నై సూపర్ కింగ్స్, కేకేఆర్ తదితర జట్లకు తన ప్రాతినిథ్యం వహించాడు.

# మ్యాక్స్ వెల్ కు జరిమానా..



పంజాబ్ కింగ్స్ స్టార్ ఆల్ రౌండర్ గ్లెన్ మ్యాక్స్ వెల్ పై బీసీసీఐ కొరడా ఝుళిపించింది. మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్ తో మ్యాచ్ సందర్భంగా క్రీడా పరికరాలను అవమానించి నందుకు గాను అతని మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించింది. ఐపీఎల్ ఆటగాళ్ల ప్రవర్తన నియామావళిలోని ఆర్టికల్ 2.2ను ఉల్లంఘించడం ద్వారా లెవల్ 1 నేరానికి పాల్పడినట్లుగా బీసీసీఐ తేల్చింది. దీంతో అతనికి శిక్ష విధించినట్లుగా తెలుస్తోంది. . ఇక మ్యాచ్ రిఫరీ విధించిన శిక్షను మ్యాక్స్ వెల్ ఒప్పుకోవడంతో దీనిప ఫర్దర్ గా ఎలాంటి హియరింగ్ ఉండబోదని తేల్చింది. ఇక ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్ లో టాస్ నెగ్గి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 219 పరుగులు చేసింది. యువ ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య ఐపీఎల్ సెకండ్ ఫాస్టెస్ట్ సెంచరీ (42 బంతుల్లో 103, 7 ఫోర్లు, 9 సిక్సర్లు) చేసిన ఇండియన్ గా నిలిచాడు. బౌలర్లలో ఖలీల్ అహ్మద్ (2/45) ఉన్నంతలో కాస్త ఫర్వాలేదనిపించాడు. అనంతరం ఛేదనలో మొత్తం ఓవర్లన్నీ ఆడిన సీఎస్కే 5 వికెట్లకు 201 పరుగులు చేసింది. ఓపెనర్ డేవన్ కాన్వే స్లో ఫిఫ్టీ (49 బంతుల్లో 69 రిటైర్డ్ ఔట్, 6 ఫోర్లు, 2 సిక్సర్లు)తో కాస్త విసుగెత్తించాడు. లోకీ ఫెర్గూసన్ రెండు వికెట్లతో సత్తా చాటాడు. ఈ విజయంతో పంజాబ్ నాలుగో ప్లేస్ కు ఎగబాకింది. ఐపీఎల్ ప్రవర్తన నియమావళి ప్రకారం ఆర్టికల్ 2.2లో క్రికెటర్ పరికరాలు, బట్టలు, గ్రౌండ్ ఎక్విప్మెంట్ ఇతర వస్తువులను అగౌరవ పరచడం నేరం. అందుకు తగినశిక్ష ఉంటుంది. అలాగే ఇదే అర్టికల్ కింద వికెట్లను తన్నడం, లేదా నిర్లక్ష్య పూరితంగా ప్రవర్తించడం, అలాగే అడ్వర్టైజింగ్ బోర్డులు, బౌండరీ ఫెన్సులు, డ్రెస్సింగ్ రూం డోర్లు, అద్దాలు, కిటికీలు, ఇతర వస్తువులపై ప్రతాపం చూపించడం నిషిద్ధం. మ్యాక్స్ వెల్ తాజాగా ఇలాంటి పనికి పాల్పడినందుకుగాను ఐపీఎల్ యాజమాన్యం శిక్ష విధించినట్లు తెలుస్తోంది. ఇక ఈ సీజన్ లో పంజాబ్ తరపున ఆడతున్న మ్యాక్స్ వెల్ అంతంతమాత్రంగానే రాణిస్తున్నాడు. ఇప్పటివరకు నాలుగు మ్యాచ్ లు ఆడిన మ్యాక్సీ.. కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు. ఫస్ట్ గుజరాత్ టైటాన్స్ పై డకౌట్ అయిన మ్యాక్సీ.. లక్నో సూపర్ జెయింట్స్ పై బ్యాటింగ్ చేయలేదు. ఆ తర్వాత రాజస్థాన్ రాయల్స్ పై 30 పరుగులతో ఫర్వాలేదనిపించాడు. ఇక తాజాగా చెన్నైతో జరిగిన మ్యాచ్ లో కేవలం ఒక్క పరుగుకే ఆలౌటై, నిరాశపర్చాడు. అయితే స్పిన్నర్ గా మాత్రం ఫర్వలేదనిపిస్తున్నాడు. గుజరాత్ , లక్నో, చెన్నై ఒక్కో వికెట్ చొప్పున మూడు వికెట్లు తీశాడు. రాజస్థాన్ పై మాత్రం వికెట్లేమీ రాలేదు. ఓవరాల్ విధ్వంసక ప్లేయర్ గా పేరున్న తన నుంచి భారీ ఇన్నింగ్స్ ను పంజాబ్ యాజమాన్యం

# గుజరాత్ గెలుపు జోరు

## 58 పరుగులతో రాజస్థాన్ చిత్తు



**వరుస విజయాలతో దుమ్మురేపుతున్న గుజరాత్ టైటాన్స్.. పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకొంది. ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో రాజస్థాన్‌ను చిత్తు చేసిన టైటాన్స్.. వరుసగా నాలుగో విజయాన్ని తమ ఖాతాలో వేసుకొంది. సాయి సుదర్శన్ క్లాసిక్ ఆటతో భారీ స్కోరు చేసిన గుజరాత్.. బంతితోనూ రాయల్స్ పనిబట్టింది.**

అహ్మదాబాద్: ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ గెలుపు జోరును కొనసాగిస్తోంది. 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' సాయి సుదర్శన్ (53 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 82)తోపాటు బౌలర్లు సమష్టిగా చెలరేగడంతో.. బుధవారం జరిగిన మ్యాచ్ గుజరాత్ 58 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను మట్టికరిపించింది. తొలుత గుజరాత్ 20 ఓవర్లలో 217/6 స్కోరు చేసింది. బట్లర్ (36), షారుక్ ఖాన్ (20 బంతుల్లో 36) రాణించారు. తీక్షణ, తుషార్ దేశ్‌పాండే చెరో 2 వికెట్లు పడగొట్టారు. ఛేదనలో రాజస్థాన్ 19.2 ఓవర్లలో 159 పరుగులకే కుప్పకూలింది. హెట్‌మయర్ (52), సంజూ శాంసన్ (41) శ్రమ వృథా అయింది. ప్రసిద్ధ్ కృష్ణ 3, సాయి కిశోర్, రషీద్ చెరో 2 వికెట్లు తీశారు.

**బ్యాటర్లు విఫలం:**

ఛేదన ఆరంభంలోనే జైస్వాల్ (6), నితీశ్ రాణా (1) వికెట్లను చేజార్చుకొన్న రాజస్థాన్.. ఏదశలోనూ మ్యాచ్‌లోకి రాలేకపోయింది. టైటాన్స్ బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు పడగొడుతూ.. స్కోరుబోర్డుకు పగ్గాలేశారు. జైస్వాల్‌ను అర్షద్ అవుట్ చేయగా.. రాణాను సిరాజ్ బోల్తాకొట్టించాడు. కానీ, కెప్టెన్ శాంసన్, రియాన్ పరాగ్ (26) మూడో వికెట్‌కు 48 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకొనే ప్రయత్నం చేశారు. అయితే, పరాగ్‌ను కేజ్రోలియా.. ధ్రువ్ జురెల్ (5) రషీద్ వెనక్కిపంపడంతో రాజస్థాన్ 68/4తో పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో శాంసన్, హెట్‌మయర్ ఐదో వికెట్‌కు 48 పరుగుల భాగస్వామ్యంతో ఆశలు రేపారు. కానీ, వీరిద్దరినీ కృష్ణ అవుట్ చేయడంతో రాజస్థాన్ పోరాటం ముగిసింది.

**నడిపించిన సుదర్శన్:**

ఓపెనర్ సుదర్శన్ కళాత్మక అర్ధ శతకంతో ముందుండి నడిపించడంతో.. గుజరాత్ సవాల్ విసరగలిగే స్కోరు చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టైటాన్స్‌ను ఆర్చర్ ఆరంభంలోనే దెబ్బతీశాడు. ఓపెనర్ శుభ్‌మన్ గిల్ (2)ను స్వల్ప స్కోరుకే అవుట్ చేశాడు. కానీ, బట్లర్‌తో కలసి రెండో వికెట్‌కు 80 పరుగుల భాగస్వామ్యంతో పటిష్ట పునాది వేసిన సుదర్శన్.. మూడో వికెట్‌కు షారుఖ్‌తో కలసి 62 పరుగులు జోడించడంతో టైటాన్స్ భారీ స్కోరు చేసింది. దేశ్‌పాండే వేసిన నాలుగో ఓవర్‌లో సుదర్శన్ 18 పరుగులు రాబట్టాడు. కానీ, మరో ఎండ్‌లో బట్లర్ ఆచితూచి ఆడడంతో.. ఆరు ఓవర్లకు టైటాన్స్ 56/1తో నిలిచింది. క్రీజులో కుదురుకొన్న బట్లర్.. ఫరూకీ బౌలింగ్‌లో రెండు ఫోర్లతో బ్యాట్‌కు పనిచెప్పాడు. అయితే, 10వ ఓవర్‌లో తీక్షణ బౌలింగ్‌లో సింగిల్‌తో సుదర్శన్ ఫిఫ్టీ పూర్తి చేసుకొన్నా.. అదే ఓవర్‌లో బట్లర్ వికెట్ల ముందు దొరికిపోయాడు. ఈ దశలో



షారుక్ క్రీజులోకి రావడంతో స్కోరు బోర్డు ఊపందుకొంది. రెండు వరుస బౌండ్రీలతో బ్యాట్‌కు పనిచెప్పిన షారుక్.. తుషార్ బౌలింగ్‌లో సిక్స్ బాదాడు. ఇక, తీక్షణ బౌలింగ్‌లో 6,4,4తో చెలరేగిన షారుక్.. డెత్ ఓవర్లలో విజృంభిస్తాడనుకొంటే స్టంపౌటయ్యాడు. రూథర్‌ఫోర్డ్ (6)ను సందీప్ పెవిలియన్ చేర్చగా.. సుదర్శన్, రషీద్ (12)లను దేశ్‌పాండే అవుట్ చేశాడు. కానీ, చివరి ఓవర్‌లో ధాటిగా ఆడిన తెవాటియా (24 నాటౌట్) టీమ్ స్కోరును 220కి చేరువ చేశాడు.

**స్కోరుబోర్డు**

గుజరాత్: సాయి సుదర్శన్ (సి) శాంసన్ (బి) దేశ్‌పాండే 82, గిల్ (బి) ఆర్చర్ 2, బట్లర్ (ఎల్బీ) తీక్షణ 36, షారుక్ ఖాన్ (స్టంప్డ్) శాంసన్ (బి) తీక్షణ 36, రూథర్‌ఫర్డ్ (సి) శాంసన్ (బి) సందీప్ 7, తెవాటియా (నాటౌట్) 24, రషీద్ (సి) జైస్వాల్ (బి) దేశ్‌పాండే 12, అర్షద్ (నాటౌట్) 0, ఎక్స్‌ట్రాలు: 18బీ మొత్తం: 20 ఓవర్లలో 217/6బీ వికెట్ల పతనం: 1-14, 2-94, 3-156, 4-163, 5-187, 6-201బీ బౌలింగ్: ఆర్చర్ 4-0-30-1, ఫరూఖీ 4-0-38-0, తుషార్ దేశ్‌పాండే 4-0-53-2, సందీప్ శర్మ 4-0-41-1, తీక్షణ 4-0-54-2.

రాజస్థాన్: జైస్వాల్ (సి) రషీద్ (బి) అర్షద్ 6, సంజూ శాంసన్ (సి) సాయి కిషోర్ (బి) ప్రసిద్ధ్ 41, నితీశ్ రాణా (సి) ఖేజ్రోలియా (బి) సిరాజ్ 1, పరాగ్ (సి) బట్లర్ (బి) ఖేజ్రోలియా 26, జురెల్ (సి) సాయి సుదర్శన్ (బి) రషీద్ 5, హెట్‌మయెర్ (సి) సాయి కిషోర్ (బి) ప్రసిద్ధ్ 52, శుభమ్ దూబె (ఎల్బీ) రషీద్ 1, ఆర్చర్ (సి) గిల్ (బి) ప్రసిద్ధ్ 4, తీక్షణ (సి) సాయి సుదర్శన్ (బి) సాయి కిషోర్ 5, తుషార్ దేశ్‌పాండే (సి) రషీద్ (బి) సాయి కిషోర్ 3, సందీప్ శర్మ (నాటౌట్) 6, ఎక్స్‌ట్రాలు: 9బీ మొత్తం: 19.2 ఓవర్లలో 159 ఆలౌట్‌బీ వికెట్ల పతనం: 1-10, 2-12, 3-60, 4-68, 5-116, 6-119, 7-144, 8-145, 9-150, 10-159బీ బౌలింగ్: సిరాజ్ 4-0-30-1, అర్షద్ 2-0-19-1, ప్రసిద్ధ్ కృష్ణ 4-0-24-3, కుల్వంత్ ఖేజ్రోలియా 3-0-29-1, రషీద్ 4-0-37-2, సాయి కిషోర్ 2.2-0-20-2.

# 2010 నుంచి మరింత స్థిరంగా ప్రదర్శన కనబరిచాను

## నెం.3లో బ్యాటింగ్ తో నా కెరీర్ మలుపు తిరిగింది

## ఎవరూ ఫ్లోలో ఉంటే వారు ముందుంటారు

## విరాట్ కోహ్లీ ఆసక్తికర వ్యాఖ్యలు

ఐపీఎల్‌లో ప్రస్తుతం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మంచి ప్రదర్శన చేస్తోంది. ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచుల్లో మూడింటిలో గెలిచి పాయింట్ల పట్టికలో 6 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. ఆ జట్టు స్టార్ బ్యాటర్ కోహ్లీ కూడా మంచి ఫామ్ లోనే ఉన్నాడు. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న విరాట్.. తన ఐపీఎల్ కెరీర్ ప్రారంభం రోజులను గుర్తుచేసుకున్నాడు. అప్పుడు తాను ఎలాంటి ఒడుదొడుకులను ఎదుర్కొన్నాడు, గేమ్ ఛేంజిగ్ మూమెంట్స్ ఏంటి, ఇన్నేళ్లలో ఐపీఎల్ తనను ఓ మంచి ప్లేయర్ గా ఎలా తీర్చిదిద్దింది వంటి సంగతులను గుర్తుచేసుకున్నాడు. ఇంకా శ్రేయస్ అయ్యర్ గురించి కూడా మాట్లాడాడు."ఐపీఎల్‌లో తొలిసారి ఆడినప్పుడు, పూర్తి ఆశ్చర్యానికి గురయ్యాను. అప్పటివరకు జహీర్ ఖాన్, యువరాజ్ సింగ్ తప్ప.. అనిల్ కుంబ్లే, రాహుల్ ద్రావిడ్ లాంటి జాతీయ స్థాయి దిగ్గజ క్రికెటర్స్ ను ఎప్పుడూ కలవలేదు. దీంతో వారున్న డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లడం నాకు ఓ కలల ప్రపంచంలా అనిపించింది. అయితే ఆ ఉత్సాహంతో పాటు ఒత్తిడి కూడా వచ్చింది. అప్పుడు నా ఆట స్థాయి, వాళ్ల రేంజ్ లో లేదని నాకు తెలుసు. కాబట్టి నేనేంటో నిరూపించుకోవాలి. ఆ ఒత్తిడే తొలి సీజన్‌లో నాకు కాస్త ఇబ్బందిగా మారింది. ఇప్పటికీ ఆ అనుభవం మర్చిపోలేనిది" అని విరాట్ కోహ్లీ అన్నాడు.రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)తో తన ప్రారంభ రోజులకు గుర్తుచేసుకున్నాడు విరాట్ కోహ్లీ. బ్యాటింగ్ ఆర్డర్‌లో నిలకడ స్థానం దొరికాకే, తన కెరీర్ మలుపు తిరిగిందని వివరించాడు. "ఆర్సీబీ తరఫున మొదటి మూడేళ్లలో నాకు టాప్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసే అవకాశాలు తక్కువగా వచ్చాయి. నన్ను లోయర్ ఆర్డర్ లో పంపేవారు. అందుకే,అప్పుడప్పుడు మంచి ఇన్నింగ్స్ ఆడినప్పటికీ.. ఆ సమయంలో ఐపీఎల్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోయాను. కానీ 2009 సీజన్ నాకు కాస్త మంచిగా అనిపించింది. ఆ సీజన్ లో పిచ్‌లు నా ఆటకు అనుకూలంగా ఉండేది. బంతి బ్యాట్‌పైకి బాగా వచ్చేది. అందుకే నేను మరింత స్వేచ్ఛగా షాట్లు ఆడాను. నా కెరీర్‌లో అది కచ్చితంగా ఓ ఆసక్తికరమైన దశ. 2010 నుంచి నేను మరింత స్థిరంగా ప్రదర్శన చేయడం ప్రారంభించాను. 2011 సీజన్ నాటికి నేను రెగ్యులర్‌గా నెం.3లో బ్యాటింగ్ చేయడం ప్రారంభించాను. అప్పుడే నా ఐపీఎల్ కెరీర్ మలుపు తిరిగింది. " అని కోహ్లీ వివరించాడు.రీసెంట్ గా ఓ మ్యాచులో తనకు సెంచరీ చేసే అవకాశం ఉన్న.. జట్టు కోసం 97 నాటౌట్ ప్రదర్శన చేశాడు శ్రేయస్ అయ్యర్. దీంతో అతడిపై ప్రశంసలు కురిశాయి. వ్యక్తిగత ప్రదర్శన కన్నా, జట్టు కోసం ఆడటమే అసలైన నాయకుడి లక్ష్యమని అయ్యర్ ను ప్రశంసించారు. అదే సమయంలో.. కోహ్లీ మాత్రం అలా కాదని, వ్యక్తిగత ప్రదర్శన కోసం ఆడుతాడని విమర్శలొచ్చాయి. ఇప్పుడు దాని గురించే విరాట్ పరోక్షంగా మాట్లాడాడు. క్రికెట్ లో ఇగో పనికిరాదని అన్నాడు. వ్యక్తిగత ప్రదర్శన కన్నా, మ్యాచ్ పరిస్థితుల ఆధారంగానే నిర్ణయాలు తీసుకోవడం తనకు ముఖ్యమని చెప్పాడు కోహ్లీ. ఎప్పుడు కూడా జట్టు కోసమే తాను ఆడినట్లు అన్నాడు. "ఇటీవల జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లలో చూస్తే ఇది అర్థమవుతుంది. ఓ మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ బాధ్యత తీసుకుని, ముందుండి ఆడాడు. ఇక్కడ ఈగో(అహం) గురించి మ్యాటర్ కాదు. ఆ సమయంలో నేను గేమ్‌లో రిథమ్‌లో ఉండి ఉంటే, నేను ముందడుగు వేసి బాధ్యత తీసుకుని మరింత ఆడేవాడిని. నిర్ణయాలు తీసుకునే వాడిని. ఎవరూ ఫ్లోలో ఉంటే వారు ముందుంటారు అంతే. అయితే ఇది మరో ఆటగాడిని అధిగమించాలని కాదు. అలా అని నా దగ్గర ప్రతిభ లేదని కూడా కాదు. మ్యాచ్ పరిస్థితిని అర్థం చేసుకుని ముందుకు వెళ్లడమే నాకు ముఖ్యం. అదే నేను ఎప్పుడూ గర్వంగా భావిస్తాను." అని విరాట్ చెప్పుకొచ్చాడు.





## ఎన్టీఆర్,ప్రశాంత్ నీల్ కాంబో

### 22 నుంచి షూటింగ్‌లోకి జూనియర్

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. ర ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎన్టీఆర్ 31గా ఈ ప్రాజెక్ట్ రాబోతుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్నది. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు లొకేషన్స్‌లో ప్రశాంత్ నీల్ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. అయితే తాజాగా ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను ప్రకటించారు మేకర్స్. ఎన్టీఆర్ ఎప్పుడెప్పుడు ఈ మూవీ సెట్స్‌లో అడుగుపెట్టబోతున్నాడని అభిమానులు ఎదురుచూస్తుండగా.. వారికి గుడ్ న్యూస్ చెబుతూ.. ఈ నెల 22 నుంచి తారక్ ఈ మూవీ షూటింగ్‌లో పాల్గొంటారని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇక ఈ క్రేజీ అప్‌డేట్‌తో ఎన్‌టీఆర్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందించనున్నారు.



## లెనిన్‌గా వస్తోన్న అక్కినేని అఖిల్


అఖిల్ అక్కినేని హీరోగా, మురళీ కిషోర్ అబ్బురు దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'లెనిన్'. అక్కినేని నాగార్జున, సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ నాగవంశీ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు తాజాగా 'లెనిన్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. అఖిల్ పుట్టిన రోజును పురస్కరించుకుని లెనిన్ టైటిల్ గ్లింప్స్ ను విడుదల చేశారు. ప్రేమ కన్నా ఏ యుద్ధం హింసాత్మకమైనది కాదు.. అనే ట్యాగ్‌లైన్‌తో రూపొందిన ఈ సినిమా గ్లింప్స్ చూస్తుంటే లవ్, యాక్షన్, రొమాన్స్, డివోషనల్ అంశాలతో తెరకెక్కించినట్టు- క్లియర్‌గా అర్థమవుతుది. ముఖ్యంగా తమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ అదిరిందనే చెప్పాలి. ఇదిలా ఉండగా లెనిన్ టైటిల్ గ్లిమ్స్ సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. యూట్యూబ్ లో టాప్ లో ట్రెండింగ్ అవుతోంది. ఈ విషయాన్ని మూవీ టీమ్ సోషల్ మీడియా ద్వారా తెలిపింది. అఖిల్ ను మునుపెన్నడు చూడని లుక్ లో కనిపించడం అటు ఫ్యాన్స్ తో పాటు- సినీ ప్రేక్షకుల నుండి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఇక శ్రీలీల ఈ మూవీలో హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. శ్రీ లీల ఈ సినిమాలో డిఫరెంట్‌గా రెండు జడలలో కనిపించింది. వరుస డిజాస్టర్స్ తర్వాత అటు అఖిల్ ఇటు శ్రీ లీల చేస్తున్న ఈ సినిమాతో సాలిడ్ హిట్ ఇస్తారని ఇరువురి ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.,



## అవును..నేను ఒంటరినే: తమన్నా


అవును...నేను ఒంటరినే అంటూ తమన్నా భాటియా సమాధానం ఇచ్చారు. తమన్నా వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే.. ఆమె కొన్నేళ్లుగా విజయ్ వర్మతో ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. వారిద్దరూ విడిపోయినట్లు కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. పెళ్లి విషయంలో ఇద్దరి మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తాయని, అందుకే బ్రేకప్ చెప్పేసుకున్నారని తెలుస్తోంది. అయితే, బ్రేకప్ వార్తలపై వీరిద్దరూ ఎక్కడా స్పందించలేదు. 'ఓదెల 2'ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా పాల్గొంటున్న నటి తమన్నా తాజాగా జరిగిన ట్రైలర్ విడుదల ప్రచార కార్యక్రమంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. నటుడు విజయ్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ ఒక విలేకరి తమన్నాను ప్రశ్నించారు.దీనిపై ఆమె తనదైన శైలిలో స్పందించారు. విజయ్ అనే పేరు ఎక్కడా రాకుండా ఆమె బదులిచ్చారు. కార్యక్రమంలో తమన్నాతోపాటు- ఇతర చిత్రబృందం పాల్గొంది. ఇందులోభాగంగా ఓ విలేకరి.. మంత్రాలు, తంత్రాలు ఉపయోగించి మీరు ఎవరిమీదనైనా విజయం సాధించాలను కుంటున్నారా అని ప్రశ్నించింది. దీనిపై తమన్నా స్పందిస్తూ.. 'మంత్ర, తంత్రాలతో అలాంటిది జరుగుతుందంటే నేను నమ్మను. ఒకవేళ అదే నిజమైతే మీపై ప్రయోగిస్తా. అందరూ నా చేతుల్లో ఉ ంటారు. నేను చెప్పింది వింటారు. నేను ఏం చెబితే అదే రాసుకుంటారని ఆమె సరదాగా బదులిచ్చారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. విజయ్ పేరు ప్రస్తావించ డానికి కూడా తమన్నా ఇష్టం చూపించడం లేదని మాట్లాడుకుంటున్నారు. అనంతరం ఆధ్యాత్మిక జీవనం గురించి తమన్నా మాట్లాడారు. 'జీవితంలో మనకు ఎలాంటి సమస్య ఎదురైనా దానినుంచి బయట పడేందుకు ఎదుటి వ్యక్తులపై ఆధారపడాలను కుంటాం. ఆవిధంగా వారి నుంచి మనం సపోర్ట్ పొందుతాం. కానీ, ఆధ్యాత్మిక ప్రయాణంలో నేను ఒక విషయాన్ని నేర్చుకున్నా. ఆనందం లేదా బాధ మన చేతుల్లోనే ఉండాలి. ప్రశ్న ఏదైనా లోతుగా ఆలోచిస్తే సమాధానం కూడా దొరుకుతుందని ఆమె చెప్పారు. 2022లో విడుదలైన 'ఓదెల రైల్వేస్టేషన్'కు కొనసాగింపుగా 'ఓదెల 2' సిద్ధమైంది. ఇందులో తమన్నా శివశక్తిగా కనిపించనున్నారు. అశోక్ తేజ దర్శకుడు. ఏప్రిల్ 17న ఈ సినిమా విడుదల కానుంది.

## సీత అడల్ట్ సిరీస్‌తో తప్పు చేస్తోందా?



కేవలం నటిగానే కాదు ఎంటర్ ప్రెన్యూర్ గాను ఆలియా భట్ ప్రణాళికలు ఆశ్చర్యపరుస్తున్నాయి. తన సంపాదనను తెలివిగా వ్యాపారంలో పెట్టుబడులు పెడుతూ భారీ లాభాల్ని ఆర్జిస్తోంది. మరోవైపు సినీనిర్మాతగాను ఆలియా విజయవంతంగా ముందుకు సాగుతోంది. ఇంతకుముందు షారూఖ్ తో కలిసి డార్లింగ్స్ అనే చిత్రాన్ని నిర్మించింది. ఈ సినిమా విజయం సాధించింది. ఇటీవల జిగ్రా అనే చిత్రాన్ని నిర్మించినా బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచింది.

ఆలియా ఇకపైనా సినీనిర్మాణంలో సీరియస్ గా ముందుకు సాగుతోంది. తాజా సమాచారం మేరకు.. అలియా భట్ పూర్తిగా కొత్తవారితో అడల్ట్ వెబ్ సిరీస్‌ను నిర్మించబోతున్నట్లు సమాచారం. దీనికి ఎవరు దర్శకత్వం వహిస్తారు? అనేదానిపై స్పష్టత లేదు. అడల్ట్ సిరీస్ కథ, కాన్సెప్ట్ విన్న తర్వాత ఆలియా నో చెప్పలేకపోయారట. అయితే ఈ సిరీస్ లో బోలి కంటెంట్ ఆశ్చర్యపరుస్తుందని చెబుతున్నారు. ఆర్.ఆర్.ఆర్ లో సీతగా నటించిన ఆలియాకు సౌత్ లో ప్రత్యేకమైన ఇమేజ్ ఉంది. కానీ అందుకు విరుద్ధమైన కంటెంట్ ని ఆలియా ప్రోత్సహించడం ఆశ్చర్యకరమే.



## వరుస ఫెయిల్యూర్స్‌తో కావ్య థాపర్ సైలెంట్

గత ఏడాది బాగా హడావుడి చేసిన బ్యూటీ కావ్య థాపర్ ఈ ఏడాది సైలెంట్ అయ్యింది. ప్లాప్స్ ఆమె కెరీర్ పై గట్టి దెబ్బే వేశాయి. స్టార్ హీరోలతో జోడీ కట్టినప్పటికీ ఇప్పుడు ఛాన్సుల కోసం వెయిట్ చేస్తోంది. ఈ మాయ ప్రేమేమిటోతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన కావ్య బేబీ ఈ ఏడేళ్లలో పది సినిమాలు కూడా చేయలేకపోయింది. కోలీవుడ్, బాలీవుడ్‌లోకి స్టెప్ ఇన్ అయినా పెద్దగా కలిసి వచ్చిందీ ఏమీ లేదు.

ఏక్ మిని కథ, పిచ్చైకారన్ చిత్రాల్లో మంచి ఫెర్ఫామెన్స్ చూపించడంతో టాలీవుడ్ స్టార్ హీరోలతో నటించే ఛాన్సులు కొల్లగొట్టింది కావ్య. అప్పటి వరకు ఏడాదికి ఒక్క మూవీ చేసుకుంటూ వచ్చిన భామ లాస్ట్ ఇయర్ నాలుగు సినిమాలతో పలకరించింది. రవితేజ ఈగల్, సందీప్ కిషన్ ఊరు పేరు భైరవకోన, రామ్ డబుల్ ఇస్మార్ట్, గోపీచంద్ విశ్వమ్‌లో గ్లామరస్ రోల్‌లో కనిపించింది కానీ ఊరు పేరు భైరవ కోన మినహా మిగిలివన్నీ డిజాస్టర్లు. ఈ హ్యాట్రిక్ ప్లాప్స్ ఆమె కెరీర్‌పై గట్టి దెబ్బేశాయి. పేలవమైన స్క్రిప్ట్స్ కావ్యను ఫేడవుటుకు దగ్గర చేశాయి. విశ్వం తర్వాత కాస్త గ్యాప్ తీసుకునేందుకు వెకేషన్స్‌కు వెళ్లిన కావ్య థాపర్ మళ్లీ కెరియర్ పై ఫోకస్ చేస్తోంది. ఓ సినిమాకు కమి-టైనట్లు- టాక్. ధమాకా దర్శకుడు త్రినాథ రావు నక్కిన అప్ కమింగ్ ప్రాజెక్టులో ఓకే అయినట్లు- టీఎఫ్ఐలో బజ్ నడుస్తోంది. హవీష్ హీరోగా తెరకెక్కుతోన్న ఈసినిమా ఇప్పటికే సెట్స్ పైకి వెళ్లినట్లు- సమాచారం.

## అజిత్ ఇచ్చిన ధైర్యమే ముందుకు నడిపించింది

సీనియర్ నటుడు అజిత్‌ను కలిసిన తర్వాత తన జీవితమే మారిపోయిందన్నారు దర్శకుడు అధిక్ రవిచంద్రన్. ఆయన తెరకెక్కించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈసందర్భంగా ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ అజిత్‌పై ప్రశంసలు కురిపించారు. 22 ఏళ్ల దర్శకుడిగా తొలి సినిమాను తెరకెక్కించాను. ఆ తర్వాత ఓ సినిమా (అన్బానవన్ అసరాధవన్) ఫ్లాప్ అయింది. ఆ సమయంలో అజిత్ తప్ప నాకెవ్వరూ ధైర్యం చెప్పలేదు. ఆయన ఇచ్చిన మద్దతు ఎప్పటికీ మర్చిపోలేను. అప్పటినుంచి నా ఆలోచనల్లో మార్పు వచ్చింది. అప్పటితో పోలిస్తే ఇప్పుడు ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. ప్రేక్షకులు ఎలాంటి సినిమాలను ఆదరిస్తారో అర్థమైంది. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెరకెక్కించే సమయంలో ఆయన గురించి మరింత తెలుసుకునే అవకాశం వచ్చింది. ఆయన చుట్టూ ఉండే వ్యక్తులతో ఎలా వ్యవహరిస్తారో తెలుసుకున్నాను. ఆయన ఒక లెజెండ్. ఎవరినీ బాధపెట్టరు. ఎవరి గురించి చెడుగా మాట్లడరు. ఆయన కోసం ఎన్నో కాస్ట్యూమ్స్ తయారుచేశాం. వాటిని ఎంతో ఓపికగా ధరించారు' అని చెప్పారు. అజిత్‌కుమార్ హీరోగా అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' కోసం సినీప్రియులు ఎదురుచూస్తున్నారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463